TIMES OF VARTHA (07-03-2025)MADKMA_times of varha main (13-2).qxd 3/7/2025 7:13 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 07 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 209 పేజీలు 10 వెల : 6/-

## ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన ముసాయిదా

# బిల్లులకు క్యాబినెట్ ఆమోదం

- రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు
- ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ
- 30 వేల ఎకరాల్లో అభివృద్ధి.. 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ' ఏర్పాటు
- హెచ్ఎండీఏ పరిధిలోని 36 గ్రామాలు కూడా బదిలీ
- టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ ట్రస్టు బోర్డు
- 10,954 గ్రామ పాలన అధికారుల నియామకం
- అర్హులైన పాత వీఆర్ఓ, వీఆర్ఏలకు మళ్లీ చాన్స్
- కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

షెడ్యూల్డు కులాల (ఎస్సీ) వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సర్వేలు, కమిషన్ల నివేదికలు, మేధావులు, కుల సంఘాల అభిప్రాయాల ఆధారంగా విస్తృత కసరత్తు చేసి, చట్టాల రూపకల్పనకు మార్గాన్ని సుగమం చేసింది. ఈ మేరకు మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుతోపాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతంబీ విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రెండు ముసాయిదా బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. వీటిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రానికి తమ వాణిని వినిపించాలని తీర్మానించింది. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంజరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9 గంటల వరకూ ఆరు గంటలపాటు సుదీర్ఘంగా కొనసాగింది. అనంతరం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్ నిర్ణయాలను విలేకరులకు వెల్లడించారు.

### ఎస్సీ వర్గీకరణపై ముసాయిదా బిల్లు

"ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయి. సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కొన్ని గంటల్లోనే.. దానిని తమ ఇందిరమ్మ ప్రభుత్వం తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్న మాట ప్రకారం.. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేశారు. ఆయన ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించింది. కమిషన్ సిఫారసులను పునఃపరిశీలన చేయాలంటూ వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించాలంటూ మళ్లీ షమీమ్ అక్తర్ కమిషన్‌కు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండడానికి, మొక్కుబడిగా చేశారన్న ఇబ్బంది రాకుండా ఉండడానికి మళ్లీ కమిషన్‌కు అప్పగించాం. వీటిని పరిశీలించిన కమిషన్.. ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ముసాయిదా బిల్లును రూపొందించాం" అని పొంగులేటి వివరించారు. దీనిని రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, చట్ట రూపంలో తీసుకురావాలని క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కుల గణన సర్వే, బలహీన వర్గాల సంఘాలు, మేధావుల సలహాలపై క్యాబినెట్‌లో చర్చించామని, ఈ వివరాలతో రాబోయే శాసన సభ సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. గత శాసన సభలో (2017) 37 శాతంతో పెట్టినబిల్లును వాపసు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

### 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)' ఏర్పాటు

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ 'ఫ్యూచర్ సిటీ'గా ప్రకటించడం జరిగిందని, ఈ ప్రాంతంలోని ఏడు మండలాలు, 56 గ్రామాలను కలిపి 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)'గా ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. నాగార్జున సాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యలో ఉన్న దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ 56 గ్రామాలతోపాటు ఇదివరకు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఎఫ్‌సీడీఏకు బదిలీ చేయడం జరిగింది. దీనికి 90 పోస్టులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదించింది. హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగు రోడ్డు దాటి 2 కిలోమీటర్ల బఫర్ జోన్ వరకు విస్తరించడం జరిగింది. అంటే... 11 జిల్లాలు, 104 మండలాలు,

మిగతా 10లో..

## తెలంగాణ

# రైజింగ్ కాదు..ఫాలింగ్

### జీఎస్టీ కలెక్షన్ దిగజారటానికి సీఎం అనాలోచిత చర్యలే కారణం : మాజీమంత్రి హరీశ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నది తెలంగాణ రైజింగ్ కాదనీ, ఫాలింగ్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది కరోనా సమయాన్ని తలపిస్తూ జీఎస్టీ కలెక్షన్ ఒక శాతం మాత్రమే నమోదు కావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి మరో నిదర్శనమని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తికి అద్దం పడుతుందని చెప్పారు. గత ఆరేండ్లలో జీఎస్టీ కలెక్షన్ వృద్ధి రేటు (2021 కరోనా సంవత్సరం మినహా) ఎప్పుడూ 6 శాతం కంటే ఎక్కువే నమోదైందని గుర్తుచేశారు. హైడ్రా, మూసీ వంటి తలా తోక లేని నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్ల 2024 ఆగస్టు తర్వాత రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గణనీయంగా తగ్గిందని తెలిపారు. 2024 ఏప్రిల్-నవంబర్, 2023 ఏప్రిల్-నవంబర్ మధ్య కాలంలో వాహన విక్రయాలు పోల్చితే -0.8 శాతం నమోదు అయినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ ఆదాయంలో తక్కువ వృద్ధి రేటు, రిజిస్ట్రేషన్ల, వెహికల్ ట్యాక్స్‌లో నెగెటివ్ వృద్ధి రేటు రేవంత్ రెడ్డి పాలన వైఫల్యాన్ని ఎండగడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పి పాలన పై శ్రద్ధ వహించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## బీజేపీని రేవంత్‌రెడ్డే

# గెలిపిస్తున్నారు

### కులగణనే తప్పుల తడక

### దీనిపై చర్చకు సిద్ధం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన తప్పుల తడకని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. బీసీల సంఖ్యను తగ్గించి చూపారని విమర్శించారు. ఈ అంశంపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సీఎంకు సవాల్ విసిరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొనసా గుతున్నదంటే, అందుకు సీఎం రేవంత్‌రెడ్డే కారణమని చెప్పారు. తెలంగాణలో ఆ పార్టీని గెలిపించే పనిలో పడ్డారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి ఓటమికి రేవంతే కారణమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష ఓట్లు కూడా రాని బీజేపీకి, ఎంపీ ఎన్నికల్లో ఆరు లక్షల ఓట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బుధవారం హైదరబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంఘాల నేతలతో కలిసి మల్లన్న విలేకర్లతో మాట్లాడారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ ఆయన్ను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మల్లన్న మాట్లాడుతూ తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్‌రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. 'నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం కోరుకుంటున్నారు.

## ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



5లో..

## లగచర్ల, హకీంపేటలో

# భూసేకరణపై స్టే

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- ఎనిమిది ఎకరాలపై అభ్యంతరం
- 2013 భూసేకరణ చట్టం ప్రకారం
- పరిహారం చెల్లించటం లేదని పిటిషనర్ ఆరోపణ విచారణ
- వచ్చే నెల 7కు వాయిదా వేసిన న్యాయస్థానం




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లగచర్ల, హకీంపేటలో భూసేకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన నో టిఫికేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసింది. అదేవిధంగా భూసేకరణపై తక్షణమే స్టే విధిస్తున్నట్లు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను వచ్చే నెల 7కు వాయిదా వేసింది. అయితే, లగచర్ల, హకీంపేట్ గ్రామాల్లోని భూ సేకరణ నోటిఫికేషన్‌లో పేర్కొన్న మొత్తం 8 ఎకరాలపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసి స్టే ఇచ్చింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం రైతుల నుంచి భూములను సేకరించాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే లగచర్ల భూములు ఇవ్వడానికి రైతులు వ్యతిరేకించారు. కలెక్టర్ మీద కూడా దాడి జరిగిం ది. దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి, రిమాండ్ చేశా రు. కొడంగల్ మాజీ ఎంఎల్ఎ పట్నం నరేందర్ రెడ్డి ఈ ఘటనలో అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో భూసేకరణ నోటిఫికేషన్ ప్రభుత్వం రద్దు చేసుకుంది. ఫార్మా కంపెనీ కోసం కాకుండా ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూసేకరణకు ప్రభుత్వం సంసిద్ధమైంది. మళ్ళీ నోటిఫికేషన్ జారీ చేసింది. లగచర్లలో భూసేకరణను వ్యతిరేకిస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. భూసేకరణ నిలుపుదల చేయాలని కోర్టును అభ్యర్థించారు. హకీంపేటలో కూడా భూసేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. శివకుమార్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. భూసేకరణ నోటిఫికేషన్‌ను నిలుపుదల చేయాలని కోరారు. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్కు కోసం 351 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడం

మిగతా 10లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
07-03-2025


## కల్దుర్కి చెరువు నుంచి మొరం తవ్వకాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామ శివారు బొడ్డెమ్మ చెరువులో మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.చెరువులు కుంటలలో చేపట్టకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ జెసి బిలతో క్రమ పద్ధతి లేకుండా తవ్వకాలు చేపడుతున్నారు.ఈ విషయమై నీటిపారుదల శాఖ రెవెన్యూ అధికారులకు సమాచారం స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తప్పుడు ప్రచారాలతో అడ్మిషన్లు చేస్తూ మోసం చేస్తున్న యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తప్పుడు ప్రచారాలతో అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న ప్రెసిడెన్సీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రఘురాం నాయక్ మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ మండలం భారతీ గార్డెన్ దగ్గర ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ పేరుతో ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ ఆరావళి క్యాంపస్ స్కూల్ ఈ ఈ విద్యా శాఖ నుంచి ఎటువంటి అనుమతి లేకున్నా, బిల్డింగ్ పూరి కాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ 50 శాతం ఫీజు ముందే వసూలు చేస్తున్న ప్రెసిడెన్సి స్కూల్ యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, నిజామాబాద్ నగరంలో పలుచోట్లలో ఏర్పాటుచేసిన హోర్డింగులను అన్నిటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ను కోరారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి ప్రెసిడెన్సీ విద్యాసంస్థల మీద వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు.విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించకపోతే విద్యాశాఖ కార్యాలయం ముట్టడి చేస్తాం అని అన్నారు. అవసరం అనుకుంటే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా ప్రెసిడెన్సీ విద్యా సంస్థల పై భౌతిక దాడులు కూడా చేయడానికి దిగుతామన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి విద్య శాఖ నుంచి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే ప్రక్రియ ముగిసింది కావున విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాల్సిందిగా కోరుతున్నాం ఉన్నారు. తమ పిల్లలను ప్రెసిడెన్సి స్కూల్లో అడ్మిషన్లు తీసుకొని విద్యార్థుల జీవితాలను నాశనం చేసుకోకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు సుభోద్, కుశాల్, శివాజీ పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫామ్ కుట్టడంలో నైపుణ్యం పెంపొందించుకోవాలి

### డి ఆర్ డి ఓ సాయ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్






స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫారం కుట్టడంలో నైపుణ్యం పెంచుకోవాలని, నాణ్యమైన దుస్తులు సకాలంలో పంపిణీ చేయాలని డి ఆర్ డి ఓ సాయ గౌడ్ సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో అన్ని మండల సమాఖ్యలకు చెందిన మాస్టర్ ట్రెయినర్స్ కు జరిగిన టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు టైలరింగ్ లో బల్క్ కట్టింగ్, ఖాజా, బటన్ కుట్టడంలో శిక్షణ ఇస్తున్నామని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణను మాస్టర్ ట్రైనర్ లు రెండు రోజుల పాటు ఇవ్వనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాయి గౌడ్, ఏ డి ఆర్ డి ఓ రవీందర్, డీపీయం సాయిలు, ఏపీఎం రాజేందర్, శిక్షకులు మాధవి, లత, పద్మ, సుజాత, మంజుల అన్ని మండలాల నుంచి మహిళా టైలర్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సదస్సులో జిజి కాలేజ్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కళాశాల కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల చరిత్ర విభాగం విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల చెందిన విద్యార్థులు ఎస్.మంగ,బి.చందన,పి.చికిత,సి.హెచ్.అక్షయ,ఆర్. చందన, బి.దివ్యరాణి.ఈ బృందం"తెలంగాణ పండుగలు-జాతరలు"అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టును సమర్పించారు.చరిత్ర అధ్యాపకుడు శ్రీనివాస్ పర్యవేక్షణలో విద్యార్థులు తమ ప్రాజెక్టును రూపొందించాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

## దిగజారుడు మాటలతో ఎంపీ పదవిని అపహాస్యం చేస్తున్న ఫేక్ డిగ్రీ అరవింద్

- సుదర్శన్ రెడ్డి అంటేనే అభివృద్ధికి మారుపేరు
- నిజామాబాద్ జిల్లా అభివృద్ధి ప్రదాత సుదర్శన్ రెడ్డి
- రూరల్ నియోజకవర్గం సుద్దపల్లిలో 120 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేయించారు
- వాస్తవాలు తెలుసుకొని మాట్లాడకుంటే తగిన బుద్ధి చెప్తాం
- ఎన్.ఎస్.యు. ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణు రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

ఒక ఎంపీ హోదాలో ఉండి దిగజారుడు మాటలు మాట్లాడుతూ ఫేక్ డిగ్రీ అరవింద్ తన పదవిని సైతం అపహాస్యం పాలు చేస్తున్నాడని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్ ఆరోపించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పై బిజెపి నాయకుడు, నిజామాబాద్ ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఎన్.ఎస్.యు. ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ జవహర్ నవోదయ మంజూరు విషయమై మా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి పై దిగజారుడు మాటలు మాట్లాడిన నిజామాబాద్ ఎంపీ అరవింద్ పార్లమెంట్ సభ్యుడు అనే విషయం మర్చిపోయి సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పెద్దలను ఎలాగా గౌరవించాలో తెలియని సంస్కారహీనుడు ఎంపీ అరవింద్ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ అరవింద్ లాగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి ఫేక్ ఫేక్ డిగ్రీలతో గెలిచే నాయకుడు సుదర్శన్ రెడ్డి కాదని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రజల గుండెల్లో అభివృద్ధి ప్రదాతగా పేరు సంపాదించుకున్న వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని ఆయన అన్నారు. ఎంపీ అరవింద్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, సుదర్శన్ రెడ్డి హయాంలో జిల్లాకు ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్, డిచ్పల్లి లో తెలంగాణ విశ్వవిద్యాలయం లాంటి వాటిని జిల్లాకు మంజూరు చేయించారని, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి కోసం అనేక రకాల ప్రాజెక్టులను తీసుకురావడం జరిగిందని, మీరు మాత్రం ఎంపీగా గెలిచి పెద్దపల్లి నిజామాబాద్ రైల్వే లైన్ తోపాటు మాధవ నగర్ బ్రిడ్జి, మామిడిపల్లి బ్రిడ్జిలను ఏళ్ల తరబడిగా పెండింగ్ లో పెట్టారని, కొన్ని ఏళ్లుగా వాటి పనులు ఇంకా పూర్తి కాకపోవడం ఎంపీ అరవింద్ చేతగానితనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. అదేవిధంగా పసుపు బోర్డు తెస్తానని చెప్పి తూతూ మంత్రంగా పేపర్లపై బోర్డును తెచ్చి ప్రజలను మాయ చేసిన మోసగానివి నువ్వైతే నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జిల్లా జిల్లాలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి వేల ఎకరాలను సస్యశ్యామలం చేసిన చరిత్ర సుదర్శన్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎలాగైతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన, హైడ్రా, ఇతర ప్రాజెక్టులకు అడ్డు పుల్ల వేస్తున్నారని ప్రజలు గ్రహించడంతో దిక్కుతోచని స్థితిలో బిజెపి రాష్ట్ర నాయకత్వం జిల్లాలో ఆయా ఎమ్మెల్యేల పై విష ప్రచారం చేయాలని వారి ఎంపీలను, ఎమ్మెల్యేలను, నాయకులను ఆదేశించిందన్నారు. అందులో భాగంగానే ఎంపీ అరవింద్ మా సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డిని టార్గెట్ చేశారన్నారు. జవహర్ నవోదయ జిల్లాకు మంజూరు చేసినట్టే చేసి దానిని కాంగ్రెస్ నాయకులు కావాలని దానిని అడ్డుకుంటున్నారని విషప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని కానీ అభివృద్ధికి అడ్డుపడే వ్యక్తి సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి కాదని స్పష్టం చేశారు. అలాంటి నీచ సంస్కృతి కిషన్ రెడ్డిది.. నీ బిజెపి పార్టీది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలనే తప్పుడు ఆలోచనలు తప్ప నిజంగా నీకు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే ముందు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి వాటిని పూర్తి చేయాలని, అలాగే తెలంగాణకు కేంద్ర బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించినప్పుడు అధిక నిధులు కేటాయించాలని మీ పార్టీపై ఒత్తిడి చేయాలన్నారు. అంతేతప్ప మీకు అభివృద్ధి చేయడం చేతకాక కాంగ్రెస్ పార్టీ నేతలపై విష ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఇకపై పెద్దలు సుదర్శన్ రెడ్డిపై, భూపతి రెడ్డిపై, కాంగ్రెస్ నాయకులపై విచక్షణ కోల్పోయి అడ్డదిడ్డంగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరందీప్, కాంగ్రెస్ నాయకులు కిరణ్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు శివ, సాయికిరణ్, హరీష్, నరందీప్, కౌశిక్, అభిలాష్, రాహుల్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం సోషల్ వెల్ఫేర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/డిచ్పల్లి



డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, డార్మెటరీ, స్టోర్ రూం లను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు ఇప్పటికే ప్రారంభం అవగా, త్వరలో జరిగే టెన్త్ క్లాస్ వార్షిక పరీక్షల కోసం పదవ తరగతి బాలికలకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు తక్షణమే పనులు జరిపిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ మాధవీ లత, స్థానిక అధికారులు ఉన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్,సాలురా మండల కేంద్రంలోని చౌరస్తాల వద్ద బిజెపి నాయకులు గురువారం ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.టపాసులు పేల్చి ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా ఈర్వంత్ రావ్,సంగ్రామ్ పటేల్,గంగాధర్ మాట్లాడుతూ..రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు.రేవంత్ పతనానికి నాంది పడ్డట్లు వ్యాఖ్యానించారు.ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టాభద్రులు ఓటుతో బుద్ధి చెప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయినాద్,పండు,ప్రకాశ్, భాస్కర్, శంకర్, శ్రీనివాస్ సూరి,మధు,సాయిలు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి


ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా ధర్మారం ఎగ్జామ్ సెంటర్ రెసిడెన్షియల్ స్కూల్ లో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గదులను సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కాపీయింగ్ కు అవకాశం లేకుండా గట్టి నిఘా నడుమ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ మాధవీ లత, స్థానిక అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఘన విజయం కాంగ్రెస్‌కు చెంపపెట్టు

### తెలంగాణలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీ యే

### రుద్రూర్ మండల బిజెపి అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్/రుద్రూర్



తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని భారతీయ జనతా పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గెలుపు పై రుద్రూర్ మండల బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి విజయం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, ఎమ్మెల్సీల ఎన్నికల్లో బిజెపి పార్టీకి మద్దతు తెలిపిన అభ్యర్థులే ఈ విజయానికి కారణమని, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, వచ్చే స్థానిక ఎన్నికల్లో సైతం బిజెపి పార్టీ విజయం సాధిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి ఒక్క బిజెపితోనే సాధ్యమని, ఈ పార్టీ అందరికీ రక్షణ కవచంలా ఉంటుందని తెలిపారు. గత 15 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదని, గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం లేదని, గ్రూపు రాజకీయాలు చేస్తూ ఆధిపత్య పోరు కోసం పాటుపడుతోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను పక్కనపెట్టి అస్తవ్యస్త పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు. బిజెపి పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో రుద్రూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ప్రశాంత్ గౌడ్, మండల సీనియర్ నాయకులు తోట శంకర్, రాంరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, కుమ్మరి గణేష్, రేపల్లి సాయిప్రసాద్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు శివప్రసాద్, సతీష్ పవర్, శ్రీనివాస్, పోతురాజు శ్రీనివాస్, గంగాధర్, రాజేష్, రజినీకాంత్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 07-03-2025


# ఒంటరి మహిళల సంక్షేమం కోసం
# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం చేయాలి

**బహుజన లెఫ్ట్ మహిళా సంఘం**

**రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





దేశంలో ప్రతి గ్రామంలో 200 నుంచి 300 మంది ఒంటరి మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్నారని వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం చేయాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రమ్మ పూలే వర్ధంతి సందర్భంగా బహుజన శ్రామిక మహిళలు అనే అంశంపై జరిగిన జిల్లా సదస్సులో ఆమె మాట్లాడుతూ... 1909లో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో సమాన పనికి వేతనం,పని గంటలు తగ్గింపు, ఓటు హక్కు తదితర సమస్యలపై 15000 మంది శ్రామిక మహిళలు మొట్టమొదటి సారిగా గళం విప్పిన రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా చరిత్రలో మిగిలిపోయిందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం తోపాటు, భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రమ్మ పూలే 128వ వర్ధంతి సందర్భంగా బహుజన శ్రామిక మహిళల హక్కులపై బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సును నిర్వ హించారు. మార్చ్ 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మర్చ్ 10న మొదటి మహిళా ఉ పాధ్యాయురాలు సావిత్రమ్మ పూలే వర్ధంతిని బహుజన శ్రామిక దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించాలని ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశంలో బహుజన శ్రామిక మహిళల హక్కులపై విరామేరుగని పోరాటాలు నిర్వహించిన చదువుల తల్లి సావిత్రమ్మ పూలే పోరాట వారసత్వాన్ని బహుజన శ్రామిక మహిళా ఉద్యమాలు తమ భుజస్కంధాలపై మోస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచినప్పుడే బహుజన శ్రామిక మహిళల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా నాయకురాలు తూర్పు విమల, ముఖ్య అతిథిగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ప్రతిమా రాజ్, మహిళా టౌన్ ఎస్ఐ పుష్పా, గౌరవ అతిథిగా జి. ఆర్. సుజాత తెలంగాణ ఫ్యామిలీ మహిళా కోఆర్డినేటర్, నిజామాబాద్ సదరన్ హోం సూపరింటెండెంట్ జ్యోత్స్న, ఎన్జీవో నాయకులు వర్ని రాజయ్య, బహుజన శ్రామిక మహిళా ఉద్యమ నాయకులు ప్రమీల, నిజామాబాద్ నగర కమిటి నాయకులు స్వాతి, పద్మిని, నవిపేట్ పోసాని, జిల్లాలోని వివిధ మండలాల మహిళలు పాల్గొన్నారు.

## బిజెపి రూరల్ మండలంలో ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిన్న మలై అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా నిజామాబాద్ రూరల్ కార్పొరేషన్ మండల అధ్యక్షుడు జంగిటి అనంద్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వ హించారు. ఈ విజయాన్ని సాధించేందుకు భారతీయ జనతా పార్టీపై విశ్వాసం ఉంచి తమ అమూల్యమైన ఓటు వేసిన పట్టభద్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని ఆనంద్ అన్నారు. ఈ విజయం యువత శక్తికి నిదర్శనం, మార్పునకు నాంది అన్నారు. ప్రజల ఆశీస్సులతో, ఈ ఊపుతో రాబోయే మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నిక ల్లోనూ భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్, సెన్సార్ బోర్డు మెంబర్ ఆదీష్ కోర్వ, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్ కూమార్, మహేష్, మామిడాల సునీల్, ఓడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఏ రవన్న అమరత్వం స్ఫూర్తితో విప్లవ పార్టీలు ఐక్యం కావాలి

**రవన్న వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణలో న్యూ డెమోక్రసీ**

**జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతిఘటన పోరాటయోధుడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఏ రవన్న భూమి భుక్తి లేని ప్రజలకోసం, రైతు కూలీల కోసం, శ్రామికుల కోసం బలహీన వర్గాల కోసం, వారి ఆర్థిక రాజకీయ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు నిర్వహించాడని వక్తలు కొనియాడారు. న్యూ డెమోక్రసీ కార్యాలయం కోటగల్లి లోని నీలం రామచంద్రయ్య భవన్ లో ఈనెల 9న జరిగే అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ పీడిత ప్రజల కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్మించారని కొనియాడారు. ముఖ్యంగా న్యూ డెమోక్రసీ పార్టీలో చీలికవాదాన్ని తొలినాళ్ళ నుంచి వ్యతిరేకించారని, పార్టీని మొదట అధినాయకుడు చీల్చాలని ప్రయత్నించినప్పుడే చీలిక వాదానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడారన్నారు. కామ్రేడ్ రవన్న మరణానికి ముందు పార్టీలో కొంతమంది నాయకులు, తమ మాట చెల్లింపు కోసం, తమ పెత్తనం కోసం పార్టీని చీల్చాలని ప్రయత్నం చేసినప్పుడు దానిని తిప్పి కొట్టారన్నారు. కామ్రేడ్ రవన్న జీవించి ఉన్నంతకాలం పార్టీని చీల్చడానికి ఎవరూ సాహసం చేయలేకపోయారని, ఆయన మరణాంతరం కుంటి సాకులు చెప్పి కేంద్ర పార్టీగా ఉన్న న్యూ డెమోక్రసీ నుంచి కొంతమంది అవకాశవాదులు బయటికి వెళ్లిపోయారన్నారు. కామ్రేడ్ రవన్న మొదటి నుంచి విప్లవశక్తులు ఐక్యంగా ఉండాలని అప్పుడే శ్రామికులకు, ప్రజలకు అండగా ఉ ండగలుగుతామని చెప్పేవారన్నారు. తన జీవితకాలమంతా విప్లవ పార్టీల ఐక్యత కోసం కృషి చేశారని తెలియజేశారు. ఈరోజు ఎవరైతే పార్టీని చీల్చుకొని బయటికి వెళ్లారో వారు రవన్న మా నాయకుడని చెప్పుకోవడం సరికాదని అన్నారు. చీలికవాదులు ఇకనైనా ఆత్మ విమర్శ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. దాసు, న్యూ డెమోక్రసీ నిజామాబాద్ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, అఖిలభారత రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, నాయకులు ఏం. శివకుమార్, జి. రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను వ్యతిరేకించాలి.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బాల్య వివాహాలను వ్యతిరేకించాలని ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించాలి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి పద్మావతి సూచించారు. గురువారం బోధన్ పట్టణం లోని ఎస్ టి బాలికల వసతి గృహం లో అవగాహన కల్పించారు. బాల్య వివాహాల గురించి, బాల కార్మికుల నిర్మూలన ,వృద్ధుల సంరక్షణ గురించి వివరించారు .బడి మానేసిన సహచరుల వివరాలు ఉపాధ్యాయులకు తెలియజేయాలని అన్నారు. పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పద్మా సింగ్ రమణా రెడ్డి లు పరిసరాల పరిశుభ్రత గురించి ,ఎగ్జామ్స్ లో భయం లేకుండా ధైర్యంగా రాయాలని వివరించారు. న్యాయవాది కళ్యాణి బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలను వివరించారు. ఈ సమావేశం లో పార లీగల్ వాలెంటర్ సుజాత పాల్గొన్నారు.

# రాత్రి సమయాలలో ఇసుక రవాణా నిలిపి వేయాలి..

**అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు...**

**ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలి...**

**సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి...**

**పంట పొలాలను నాశనం చేస్తున్నారు...**

**కండ్గావ్ గ్రామ వాసుల డిమాండ్..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రాత్రి సమయంలో మంజీరా నది నుండి ఇసుక అక్రమ రవాణాను ఆపాలని గురువారం కండ్గావ్ గ్రామ ప్రజలు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు వినతిపత్రం అందించారు. పంట పొలాలలో నుండి టిప్పర్లు ,ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని దీనివలన పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని వాపోయారు. రాత్రి సమయాలలో డోజర్లు ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక డంప్ చేస్తున్నారని వివరించారు. ఇసుక అక్రమ రవాణా భూగర్భ జలాలు అడుగంటి పోతు న్నాయని వివరించారు.పంట పొలాలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మాఫియాను నిలదీస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఇండ్ల పైకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం భూములను కేటాయించిందని కానీ ఆ భూములలో పంట పండించు కోనీయకుండా ఇసుక మాఫి యాదారులు ఇసుక డంపు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.సంబంధిత రెవెన్యూ ,పోలీస్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వివరించారు. కల్దుర్కి ఉర్దూ మీడియం స్కూల్, కండ్గావ్ మంజీరా బ్రిడ్జి పైన, ఖడ్గం చెక్పోస్ట్ వద్ద, కండ్గావ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ,సిద్దాపూర్ గ్రామ శివారు, రాజన్న చౌరస్తా వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని కోరారు. 92,94 సర్వే నంబర్లకు సంబంధించిన భూముల వద్ద టిప్పర్లు ,ట్రాక్టర్లు వెళ్లకుండా జెసిపి లతో తోడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండ్గావ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం ఎమ్మెల్సీ విజయం

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కరీంనగర్, నిజామాబాద్ అదిలాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య, పట్టభద్రుల నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్ని అంజిరెడ్డి గెలుపొందిన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా బీజేపీ లీగల్ సెల్, న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యయ నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్య వైఖరికి నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉత్తర తెలంగాణ ప్రజలు తీర్పునిచ్చి భాజపా పై విశ్వాసం తెలియజేశారని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న ప్రగతి పథకాలు ప్రజలకు చేరువవతున్న తీరుకు స్పందించిన ప్రజలు భాజపా కు అనుకూలంగా సంఘటితం అవుతున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రజలు భాజపా పట్ల విశ్వాసాన్ని చూపారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు భాజపా నాయకత్వంలో ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయని జగన్ పేర్కొన్నారు. దేశానికి నూతన జవసత్వాలు అందించి ప్రగతి పథకాలకు నూతన ఒరవడిని మోడీ తీర్చిదిద్దారని అభివర్ణించారు. భాజపా కు అండదండలు అందించిన ఉ పాధ్యాయ పట్టభద్రుల ఓటర్లందరికి ప్రజలకు జగన్ అభివాదాలు తెలియజేశారు. రాబోవు రోజులలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిట్ల రవి, పిల్లి శ్రీకాంత్, విఘ్నేష్, పడిగేల వెంకటేశ్వర్, అంజలి, లక్మన్ రాజు, యాదగిరి, కేశవరావు, నారాయణ దాసు, అనిల్, మహేష్, దిలీప్, అవుల నారాయణ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారిక విధులను నిర్వహిస్తోంది

**లోక కళ్యాణమే లోక్ అదాలత్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,**

**డిఎల్ఎస్ఎ చైర్ పర్సన్ సునీత కుంచాల**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జన బాహూల్యపు ఆంక్షల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తన అధికారిక విధులను నిర్వహిస్తున్నదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సునీత కుంచాల అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ఈనెల 8న నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవ సదన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ న్యాయ విజ్ఞానాన్ని అందించడంలో సంస్థ తనవంతు కృషి చేస్తుందని అన్నారు. ఫోక్సో క్రిమినల్ కేసులో బాధితులకు ఆర్థికంగా అండగా నిలిచామని పేర్కొన్నారు. హత్య కేసులలో తల్లిదండ్రులను కోల్పోయిన బాలలకు ఆర్థిక పరిహారాన్ని అందించి వారి భవిష్యత్తు భద్రతకు భద్రమైన పునాదిని ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. జాతీయ న్యాయ సేవ ప్రాధికార సంస్థ నాల్సా ప్రోత్సాహం, ప్రేరణనే స్ఫూర్తిగా నిలిచిందని అభివర్ణించారు. మహిళ సాధికారతకు సంస్థ చేదోడుగా నిలిచిందన్నారు. జిల్లాలో బాలికల స్వయం భద్రతకు బాటలు వేశామని, ఆత్మరక్షణకు అవసరమైన మేరకు శిక్షణ ఇప్పించడం న్యాయ సేవ సంస్థ కీర్తికిరీటంలో కలికి తురాయిగా నిలిచిపోతుందని అభిలాషించారు. రాజీ పద్ధతిన రాజీ పడదగిన క్రిమినల్ కేసులు అన్ని రకాల సివిల్ ధావాలు వీలైనంతవరకు జాతీయ లోక్ అదాలతో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం లీగల్ అవేర్నెస్ మాడ్యూల్ క్యాంపులను జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఈనెల 8న శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలతో విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. పద్మావతి పాల్గొన్నారు.

## 56వ సారి రక్తదానం చేసిన చేసిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసార్ల శ్రీకాంత్ రెడ్డి గురువారం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 56వసారీ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు పడిపోవడంతో ఆయనను స్పందించగా రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేయాలని సూచించారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
07-03-2025


# బూత్ కార్యకర్తనే పార్టీకి వెన్నెముక

### ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపు స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది

### భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు

### దినేష్ పటేల్ కులాచారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భారతీయ జనతా పార్టీకి బూత్ కార్యకర్తలే వెన్నెముకగా నిలుస్తున్నారని నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎమ్మెల్సీ ఎన్నికలలో బూత్ కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య, పట్టుభద్రుల ఎమ్మెల్సీగా అంజి రెడ్డిని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వారి గెలుపులో బూత్ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కార్యకర్త కష్టపడ్డారు అన్నారు. ఇది స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది అని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పైన విశ్వాసంతో ఇందూరు జిల్లా నుంచి అత్యధిక మెజార్టీ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే విధమైన స్ఫూర్తితో రాబోయే ఎన్నికలలో విజయం సాధిస్తామని దిమా వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రతి రోజు మా ఎంపీ అర్వింద్ ధర్మపురి, ఎమ్మెల్యే లు ధన్ పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి ఎప్పటికప్పుడు పార్టీ పనులను పర్యవేక్షించి ఈ గెలుపులో కీలకంగా పనిచేయడం జరిగింది అన్నారు. ఈ గెలుపులో అర్వింద్ ధర్మపురి కృషి మరువలేనిది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎంతో హింసించారో నిన్నటి సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోతో అర్థం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో అభివృద్ధి పనులతో రాష్ట్రములో బీజేపీ జెండా ఎగురేష్టమని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా మేధావులు నమ్మలేదని, నీతికి నిజాయితీకి బీజేపీ అభ్యర్థులకు పట్టం కట్టారని అని అన్నారు. నిజామాబాదు జిల్లా నరేంద్ర మోదీ అడ్డా అని మరోసారి రుజువైంది అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అభివృద్ధి మీద దృష్టి పెట్టి పని చేయాలనీ హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయడంక మోగిస్తుంది అన్నారు. ఇదే విధమైన పని తీరు తో మా కార్యకర్తలం కల్సి కట్టుగా పనిచేస్తామని అన్నారు. ఒక వర్గం ఓట్ల కోసం నమ్ముతే రాబోయే పలితాలు ఇదే విదంగా ఉంటాయి అని అన్నారు. ప్రజలు బీజేపీని నమ్ముతున్నారని తెలంగాణ గడ్డ మీద కమలం జెండా ఎగురేస్తమాని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అర్వింద్ ధర్మపురి తీసుకొచ్చే నిధులకు అడ్డుకట్ట వెయ్యకుండా హెచ్చరించారు. మీకు అభివృద్ధి మీద ఎలాగో శ్రద్ధ లేదు, అభివృద్ధిని చేయాలనీ ప్రజలకు సేవ చేయాలనీ నిధులు తీసుకొస్తే ఎందుకు మీకు జిల్లా ప్రజల మీద కోపం అన్నారు. మీ తీరు మారకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు మీ పదువుల ఉడగొట్టడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బుసాపూర్ శంకర్, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి బద్దం కిషన్, కార్పొరేటర్లు మెట్టు విజయ్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు, మల్లేష్ గుప్తా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమందు విజయ్ కృష్ణ, బీజేవైఎం నాయకులు వినోద్ రెడ్డి, దేవా నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

### సెకండ్ ఇయర్ ఎగ్జామ్ కు 420గైర్హాజరు

### ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు

### వివరాలు వెల్లడించిన డిఐఈఓ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ భాష సబ్జెక్టతో పరీక్ష లు ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. 420 విద్యార్థులు గైర్హాజరు కాగా ఒక విద్యార్థి చీటీ లు రాయగా పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని అన్నారు. మొత్తం జిల్లాలో 16,343 మంది విద్యార్థులకు గాను15,923 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.4 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ధర్మారంలోని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. నిజామాబాద్ ఖిల్లా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల - బీ సెంటర్ లో ఓ విద్యార్థి చీటీలు రాస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసింది. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని ఖిల్లా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఏ సెంటర్, బి సెంటర్, నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కంటేశ్వర్ లోని ఎస్సార్ జూనియర్ కళాశాలలను, రవి కాకతీయ జూనియర్ కళాశాల ఏ సెంటర్, బీ సెంటర్, మహిళా కాకతీయ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు.పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 4 పరీక్ష కేంద్రాలను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 19 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ 3 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. కాగా నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

## సిద్దాపూర్‌లో బీజేపీ కార్యకర్తల విజయోత్సవ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



వర్ని మండలంలోని సిద్దాపూర్‌లో బిజెపి కార్యకర్తల విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో పెట్టి వస్తుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు ఎందుకంటే 42 నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించేటటువంటి ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారూ ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య గారికి భారీ విజయాన్ని అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో సిద్దాపూర్ గ్రామ అధ్యక్షుడు బామన్ అజయ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



పిట్లం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 51 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు ఎటువంటి బయందనాలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ కిషన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశి రెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, సభ్యులు రాజ్ కుమార్, ప్రమోద్,చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణని సద్వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించిందని ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25% రాయితీ ఇవ్వనుంది. నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించినందున మార్చి 31 లోగా ఈ రిజిస్ట్రేషన్ లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుందని ప్రతి ఒక్కరూ ఈ, అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నేడు ఒక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. 2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు ఫీజు నిర్ణయిస్తారని, 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు.కావున ప్రజలు వారి యొక్క భూములను ఎలాంటి వివాదాలు లేకుండా ఉండేందుకు వారు నిర్మించు కునే గృహాలకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ఎల్.ఆర్.ఎస్ ఉపయోగపడు తుందని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలన్నారు. అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబదిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని, జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు.

## 9న ఖమ్మంలో జరిగే కామ్రేడ్ రాయల వర్ధంతి సభను జయప్రదం చేయండి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నగర కార్యదర్శి సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతిసభ పోస్టర్లను ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి, అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. కామ్రేడ్ రవన్న సుదీర్ఘకాలం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడన్నారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు, నిరుపేద గిరిజనేతరకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న మార్గదర్శకత్వం అపూర్వమైందన్నారు. రష్యా తరహా పెట్టుబడిదారీ దేశంగా మన దేశముందని, భారతదేశంలో విప్లవం విజయవంతం కావాలంటే ఈ మారిన పరిస్థితి అనుగుణంగా పార్టీ కార్యక్రమం, పందా, నిబంధనావలిని మార్చుకోవాలని సిద్ధాంతికరించిన నాయకుడన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని ఆశించారని, తద్వారానే విప్లవం విజయవంతం అవుతుందని కామ్రేడ్ రవన్న సిద్ధాంతికరించారన్నారు. నేడు దేశంలో మనవాద, మతోన్మాద ఫాసిజం అత్యంత ప్రమాదంగా మారిన నేపథ్యంలో శ్రామిక, కష్టజీవుల సమైక్య, బలమైన ఉద్యమ నిర్మాణాలు అత్యంత ఆవశ్యకమన్నారు. కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభను పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. కామ్రేడ్ రవన్న వర్ధంతి సభను విప్లవాభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, సహాయ కార్యదర్శి సాయన్న, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె. సంధ్యారాణి, నాయకులు అమూల్య, లలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గెలుపు సంబరాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్,మెదక్ ,కరీంనగర్,ఆదిలాబాద్ పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మల్కకొమరయ్య ,అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా గురువారం బీజేవైఎం ఎడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు జరుపుకొన్నారు. బోధన్-నిజామాబాదు ప్రధాన రహదారిపై బీజేవైఎం నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు సాయి మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీల గెలుపుతో రాష్ట్రంలో 2028లో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు సాయి,సీనియర్ నాయకులు కట్కమ్ శంకర్, బట్టురాజు, బూత్ అధ్యక్షులు అరుణ్, కంజరి ప్రదీప్,వేణు,వీరేంధర్, సుధాకర్,అమర్,అనిరుద్, రఘు, సురేష్., శేఖర్,తదితరులున్నారు.

## బీజేపీ కార్యకర్తల విజయోత్సవ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని బిజెపి కార్యకర్తల విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో పెట్టి వస్తుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఎందుకంటే 42 నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించేటటువంటి ఎమ్మెల్సీ రెడ్డికి ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యకి భారీ విజయాన్ని అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు, జిల్లా సీనియర్ నాయకులు సాయిబాబా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మాణిక్యరావు రమేష్, కిషన్ సంజీవులు సుబ్బారావు, బాలర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటాలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌కి అవకాశం కల్పించాలి

### గిరిజన జిల్లా నాయకులు సురేందర్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కామారెడ్డి జిల్లా గిరిజన నాయకులు సురేందర్ రాథోడ్ అన్నారు. సదాశివనగర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధిష్టానం లంబాడి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసిన రాములు నాయక్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గిరిజనుల అభివృద్ధికి సహకరించాలన్నారు.



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
07-03-2025


## ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్ తో కలిసి ఆబ్కారీ, మద్యనిషేధ, ఉద్యానవన, సింగరేణి, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బూదకలాన్ గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కొరకు సింగరేణి స్థలంలో 464 ఈత చెట్ల తొలగింపు కొరకు సంబంధిత శాఖల నుండి అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు. తొలగించిన చెట్లకు బదులుగా సింగరేణి భూములలో రెట్టింపు సంఖ్యలో మొక్కలు నాటాలనే నిబంధనతో అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈత చెట్లకు సంబంధించిన నష్టపరిహారం 50 శాతం భూమి యజమాని అయిన సింగరేణికి, 25 శాతం గీత కార్మికుల సొసైటీకి, మిగిలిన 25 శాతం ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, ఒకవేళ సొసైటీ మనుగడలో లేనట్లయితే ఆబ్కారీ, మద్యనిషేధ శాఖకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ, మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు నందగోపాల్, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, డి సెక్షన్ పర్యవేక్షకులు అరవింద్, సింగరేణి సీనియర్ ఎస్టేట్ అధికారి నవనీత, ఫారెస్ట్రీ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ ఎస్ఈ ఆర్ నరేష్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఎండి ఆసిఫ్, బెల్లంపల్లి నాయబ్ తహశీల్దార్ కల్పన లు పాల్గొన్నారు.

## సమాజసేవలో సేవాసమితి రక్తదాతలు

### అత్యవసరంగా రక్తదానం చేసిన భాస్కర్

### జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



నేటి సమాజంలో అందరూ బిజీగానే ఉంటారు ఎవ్వరు ఖాళీగా లేరు కానీ మనకు ఎదుటి వాళ్ళకి సహాయం చేసే అవకాశం వచ్చినప్పుడు ఎంత బిజీగా ఉన్నా మన సమయాన్ని వారి కోసం కేటాయించాలి. అప్పుడే మన జీవితానికి సార్ధకత ఉంటుంది అని గట్టిగా నమ్మే వ్యక్తులు కామారెడ్డి రక్తదాతలు అత్యవసరం గా కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో రక్తహీనతతో చికిత్స పొందుతున్న శృతి కీ ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ తో రక్తదానానికి ముందుకు వచ్చిన మన కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన బక్కన్నగారి భాస్కర్(18వ సారి) హుటాహుటిన వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా అత్యవసరంగా రక్తదానం చేసిన రక్తదాతను కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుండెపుడి యాదవ్ రాజుల కుటుంబాలకు పెద్ద గొల్లగా బింగి రమేష్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం గుండెపూడి గ్రామం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దగోళ్లను ఎన్నుకోవడం జరిగింది. పెద్దగొల్ల గా బింగి రమేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెదగొల్ల బింగి రమేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యాదవ్ కుటుంబాల ప్రజలు నన్ను ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. యాదవ్ కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటున్నాను అని హామీ ఇచ్చారు.యాదవ్ లకు అన్నదండగా నిలుచుకుంటూ ఎల్లవేళలా వాళ్లకు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సారాకొల్ల గొల్లగా బింగి లింగమంతుల యాదవ్, కుల సర్పంచిగా గడ్డం వేంకన్న యాదవ్, ఉప సర్పంచ్ గా నాగినిబోయిన నరసయ్య యాదవ్, కార్యదర్శిగా నీలారపు వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారిగా బింగి మహేష్ యాదవ్, సలహాదారులుగా బింగి లింగుస్వామి యాదవ్ , గడ్డం కుమారస్వామి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గా బింగి ఉపేందర్ యాదవ్, అడేపు విరన్న యాదవ్ , బింగి ప్రవీణ్ యాదవ్, మారబోయిన రమేష్ యాదవ్,మారబోయిన నాగరాజు యాదవ్ , బింగి ఉపేందర్ యాదవ్, బింగి రమేష్ యాదవ్ , బింగి గంగయ్య యాదవ్ ,మారాబోయిన లింగయ్య యాదవ్, బొల్లం లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా జరగనున్న 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు

### కల్వరాల పాఠశాలను సందర్శించిన 2004-05 పూర్వ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



7న సాయంత్రం కల్వారాల గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే 60 సంవత్సరాల వజోత్సవ వేడుకలకు పూర్వ విద్యార్థులకు ఆహ్వానం అందజేశారు. ఈ మేరకు గతం లో పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు , ఉపాధ్యాయులను సన్మానించేందుకు మరియు పాఠశాల అభివృద్ధి కి తోడ్పడేందుకు తమకు తోచిన విధంగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ 60 సంవత్సరాల్లో ఎన్నో వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసించారు.తిరిగి మళ్ళీ ఇన్ని రోజుల తర్వాత అందరూ ఒకే దగ్గర కలుకోవడం ఎంతో ప్రత్యేకతను చాటుకుంటోంది అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాఠశాలను సందర్శించిన వారిలో BJYM మండల ప్రధానకార్యదర్శి పూర్వ విద్యార్థి ఏనుగు సంజీవరెడ్డి,లోకోటి గోవర్దన్,శ్రీకాంత్, వామాన్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యే ల చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




కాజీపేట - బల్లార్షా వెళ్లే రైలును పునః ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రైలును పునః ప్రారంభం కావడానికి కృషిచేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిల చిత్రపటానికి గురువారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ జన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ, కరోనా సమయంలో కాజీపేట నుండి బల్లార్షాకు వెళ్లే రైలును రద్దు చేయగా, గత బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వల్ల కరోనా అనంతరం సైతం రైలు పునః ప్రారంభం కాలేదని తెలిపారు. దీంతో ప్రయాణికులు, వ్యాపారస్తులు, కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్యను పరిష్కారానికి పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు గత ఐదు నెలల నుండి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులతో పలు మార్లు సమావేశమై, రైలు పునః ప్రారంభించాలని కోరారు. స్పందించిన రైల్వే శాఖ కాజీపేట-బల్లార్షా వెళ్లే రైలు పునః ప్రారంభించడంతో, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తురని తెలిపారు. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వల్లనే రైలు పునః ప్రారంభం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ ల హయాంలో పెద్దపల్లి పార్లమెంట్, చెన్నూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధితో ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కార్యదర్శి బియ్యపు రవి కిరణ్, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు రామసాని సురేందర్, పానుగంటి లక్ష్మణ్, ధనుక్ రాజేష్,చోటు, గణేష్, మహేష్, జీవన్, రాజేష్, చింటూ, శేఖర్, శ్రీనివాస్, సుజిత్, అశ్రాఫ్, సాత్విక్ లు పాల్గొన్నారు.

## సంబరాలు నిర్వహించిన బిజెపి శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా బిజెపి అభ్యర్థులు మల్క కొమురయ్య, చిన్నమైలు అంజిరెడ్డి లు భారీ విజయం సాధించడంతో మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో బిజెపి శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకుడు దేవరనేని సంజీవరావు, మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్ లు మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను కైవసం చేసుకునే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలో బిజెపి మరింత బలపడుతుందని, ప్రజల్లో బిజెపికి ఆదరణ పెరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో మండలంలో కాషాయ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దారవేణి రవికుమార్, బిజెపి నాయకులు కర్రె రాజయ్య, పెంచాల రంజిత్ మ, దుర్గం మల్లేష్, నామసాని శేఖర్, మారిశెట్టి దేవేందర్, చిందం కుమార్, కంది ముకుంద రెడ్డి, తైదల మారుతి, సిద్ధం శ్రీనివాస్, సుంకరి ప్రవీణ్, దశరథం గౌడ్, దుర్గం రాజయ్య, తైదల సాయికృష్ణ లు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయం 19వ వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



అయ్యప్ప స్వామి ఆలయంలో 19వ సంవత్సర వార్షికోత్సవ సందర్భంగా ఘనంగా అయ్యప్ప స్వామి అభిషేకాలు గురు స్వాములు, స్వాములు సమక్షంలో హనుమాన్ దీక్ష స్వాములకు భిక్ష కార్యక్రమం అంగ రంగా వైభవం గురువారం జరిగింది, దీనికిగాను శ్రీ మోటమర్రి కాశీనాథ్ గుప్తా మాజీ స్వామి వారి కుటుంబ సభ్యులు, గౌష్ కే. సాయిప్రసాద్ గురుస్వామి వారి తల్లి జ్ఞాపకార్థం కీర్తిశేషులు జగదంబ అమ్మ స్వామి వారి కుటుంబ సభ్యులు, నాదెళ్ల కృష్ణవేణి అమ్మ రమేష్ స్వామి వారి కుటుంబ సభ్యులు వారి కుమారుడు పెళ్లి సందర్భంగా గురువారం అయ్యప్ప స్వామి కార్యక్రమంలో బిక్షదాతగా పాల్గొన్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప, అన్నపూర్ణ మాత చల్లగా ఉండాలని నిరంతరం స్వామివారి సేవలో ఉండాలని మనసారా ప్రార్థిస్తూ అయ్యప్ప సేవా సమితి , శ్రీ అయ్యప్ప నిత్య అన్న ప్రసాద వితరణ సేవాసమితి ట్రస్ట్ కమిటీ బాన్సువాడ ప్రతినిధులు కోరుకున్నారు.

## బొడ్రాయి,ముత్యాలమ్మ ప్రతిష్టలకు హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో జరుగుతున్నటువంటి బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్టలకు బిఆర్ఎస్ చింతకాని మండల నాయకులతో కలిసి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు . కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, వేమూరి ప్రసాద్, ప్రసాద్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## బిజెపి గెలుపుతో సంబరాలు నిర్వహించుకున్న న్యాయవాదులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎన్నిక ల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడంతో గురువారం జిల్లా కేంద్రమైన మంచి ర్యాల పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం న్యాయవాది పరిషత్ ప్రధాన కార్యదర్శి తులా ఆంజనేయులు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపు కొరకు కృషి చేసిన న్యాయవాదులకు, వివిధ రంగాల పట్టభద్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందెలా ఎమ్మెల్సీగా గెలిచిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జగన్, దేగ రవి, కిషన్, నరేందర్, శేఖర్, సాగర్, సంతోష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## ఆర్య క్షత్రియ ముద్దు బిడ్డకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీ ఆర్య క్షత్రియ సంఘ సభ్యులు సదాశివనగర్ మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావుకు శాలువా కప్పి మెమొంటోతో ఘనంగా సన్మానించారు. రాజేశ్వరరావు ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లి విజయవంతంగా ముగించుకొని ఇండియాకు రావడంతో తమ సంఘ సభ్యులు విదేశీ పర్యటన చేసి రావడం అభినందనీయమని సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ ధ్యాన మందిరంలో సన్మానించారు. ఈ సందర్భంగా మరెన్నో ఉన్నత పదవులు చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు కిషన్ రావు, మోహన్ రావు, హరికిషన్ రావు, శివాజీ రావు, శ్యామ్ రావు, రామచంద్ర రావు,, అజయ్ గంగాధర్ రావు తో పాటు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-03-2025)MADKMA_times of varha main (13-2).qxd 3/7/2025 7:13 AM Page 6



# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి డిగ్రీ విద్యార్థులు

### గిరిజన సాంప్రదాయ వాయిద్యాలపై పరిశోధన

### అభినందించిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులకు హైదరాబాద్ లో నిర్వహించిన జిజ్ఞాస పోటీలకు జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ గురువారం ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిజ్ఞాస కోఆర్డినేటర్, చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ నర్రా ఏకాంబరం పర్యవేక్షంలో బిఏ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని గిరిజన సాంప్రదాయ వాయిద్యాలు, విశిష్టత అనే అంశంపై పరిశోధన చేశారన్నారు. ఇందుకుగాను వారు జిల్లాలోని పలు గిరిజన ప్రాంతాలకు వెళ్లి, ఆయా వాయిద్యాలను పరిశీలించి, వాటి తయారీ విధానం, పని విధానం గురించి తెలుసుకున్నారని, ఈ వివరాలను పొందుపరిచి, పరిశోధన ప్రాజెక్టును కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కు రాష్ట్రస్థాయి పోటీల ఎంట్రీకి గాను పంపించగా, రాష్ట్రస్థాయి పోటీలకు ఈ పరిశోధన అంశం ఎంపిక కావడం జరిగిందన్నారు. మార్చి 5న పర్యవేక్షకులు డాక్టర్ ఏకాంబరం ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థులు కే మౌనిక, డి వెంకటలక్ష్మీ, బి అభినయ, కే దీపిక, ఎండి ఫౌజియా, ఎంఅర్చన లు హైదరాబాద్ లోని రూసా భవన్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు తరలి వెళ్లి, అక్కడ రాష్ట్రస్థాయి పర్యవేక్షకుల సమక్షంలో వారు చేసిన పరిశోధన గురించి వివరించి, పలువురి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. ఇంతటి ఘనత సాధించిన పర్యవేక్షకులు డాక్టర్ ఏకాంబరం, విద్యార్థులను ఆయన అభినందనలు తెలియజేస్తూ, వారి పరిశోధన కళాశాలకు ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారిని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధన సిబ్బంది, తోటి విద్యార్థి విద్యార్థులు అభినందించారు.



## వరి పొలాలను పరిశీలించిన ఏడీఏ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



మండలంలోని పొన్నారం, లేమూర్ గ్రామ శివారు వరి పొలాలను గురువారం చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు లతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వరి పొలాలు చిరు పొట్ట దశలో ఉండి, అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగు ఆశించినట్లు గుర్తించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్గి తెగులు ఆశించినప్పుడు వరి ఆకులపై గోధుమ ఎరుపు కలగలిసిన నూలు కండి ఆకారపు మచ్చలు ఏర్పడి, క్రమేణ అవి కలిసిపోయి, ఆకులు ఎండిపోతాయని,మెడ విరుపు సైతం వస్తుందని తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ట్రీసైక్లోజోల్ 75 డబ్ల్యూపి కలది 120 గ్రాములు,50 గ్రాముల ప్లాంటుమైసిన్ తో కలిపి పైరు పై పిచికారీ చేసుకోవవాలని సూచించారు. అదే విదంగా కాండం తొలచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరిడ్ 50 శాతం ఎస్పి కలది 250 నుంచి 400 గ్రాములు లేదా క్లోరాంతనిలిప్రోల్ 18.5 ఎస్సి కలది 60 మీ.లీ. ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు పెంచాల మధు, పెంచాల రంజిత్ లు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆధ్యాత్మిక వాతావరణం నేర్పించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పిల్లలకు ఆధ్యాత్మిక వాతావరణం నేర్పించి, వారిని భగవంతుని స్మరణం వైపు నడిపించాలని వేద పండితులు సూచించారు. గురువారం పట్టణంలోని బురదగూడెంలోని అష్టలక్ష్మి, కామాఖ్య దేవి ఆలయంలో కొనసాగుతున్న విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాలు ముగిసాయి. గత మూడు రోజులుగా ఆలయంలో నూతన విగ్రహా ప్రతిష్టాపన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు వేద పండితులు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి మహాకాళి కామాఖ్య దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, గణపతి, లలితా, శ్యామల, వారాహి అమ్మవారి ప్రతిష్ట, కలశస్థాపన, కుంభాభిషేకం కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేణు శ్యామల మాత దేవిపురం మాతాజీ హాజరై, భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే దేవుని పూజించాలని, ప్రతిరోజు దేవుని స్మరించినప్పుడే ఆధ్యాత్మిక జీవనం బాగుంటుందని తెలిపారు. పిల్లలను చిన్నప్పటినుండే ఆధ్యాత్మిక జీవితం వైపు మళ్ళించాలని, అప్పుడే వారిలో సంస్కారం పెరుగుతుందని సూచించారు. ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా లేనివిధంగా బురదగూడెంలో అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయాన్ని స్థాపించడం జరిగిందని, ప్రజలంతా దేవత మూర్తులకు పూజలు నిర్వహించి, వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతి మనిషికి కోరికలు ఉంటాయని, అవి నెరవేరాలంటే భగవంతుని ఆశీస్సులు తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతులు లేని రికవరీ లను నిలిపివేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

కార్మికుల వేతనాలు నుండి వారి అనుమతి లేకుండా చేస్తున్న రికవరీలను వెంటనే నిలిపివేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఏరియా కార్యదర్శి అంబాల శ్రీనివాస్ లు గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల అనుమతి లేకుండా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తన ఇష్టానుసారంగా కార్మికుల వేతనాలు నుండి రెండు నెలలు 100 రూపాయలు రికవరీ చేయడం సరైనది కాదన్నారు. వెంటనే ఆ డబ్బులను కార్మికులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు సంతకాలు చేసినప్పుడు యాజమాన్యం నోటీస్ బోర్డు పైన వేసి, కార్మికుల నుండి అభ్యంతరాలు ఉన్నాయా, లేదా అని తెలుసుకోకుండానే, ఏకపక్షంగా కార్మికుల ఫిబ్రవరి వేతనం నుండి కార్మిక సంఘం పేరిట 100 రూపాయలు రికవరీ చేయడం చట్టబద్ధం కాదని తెలిపారు. ఇలాంటి రికవరీలు జరిగిన తీరుపై గుర్తింపు సంఘం ఏఐటియుసి తన వైఖరి తెలియజేయాలని డిమాండ్ చేశారు.

## బాన్సువాడలో బిజెపి నాయకుల సంబరాలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బిజెపి బలపరిచిన పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి గారు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా గురువారం నాడు బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మరియు తాట్కోల్ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి స్వీటు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి బలపరిచిన పట్టభద్రులు ఎమ్మెల్సీ , టీచర్స్ ఎమ్మెల్సీని ఓటు వేసి గెలిపించిన ఉద్యోగస్తులకు, నిరుద్యోగులకు, యువతకు, మేధావులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తారని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, శంకర్ గౌడ్, చిదుర సాయిలు, బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బిజెపి నాయకులు కొనాల గంగారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, చిరంజీవి, సాయి రెడ్డి, శివశంకర్, పిరాజి, దత్తు, లక్ష్మణ్, శివకుమార్, గణేష్, అంజయ్య, ఉమేష్, నాగరాజు, సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

## నసుర్ల బాద్ మండల కేంద్రంలో బిజెపి నాయకుల సంబరాలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, పట్టబద్రుల, ఎమ్మెల్సీల మల్కా కొమురయ్య ,డాక్టర్ అంజి రెడ్డి ల విజయోత్సవ సంబరాలు గురువారం నిర్వహించ రూ. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల అధ్యక్షులు సున్నం సాయిలు, జిల్లా ఓబీసీ మోర్చా వడ్ల సతీష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దళిత మోర్చా శేఖర్, సీనియర్ నాయకులు గంగాధర్ గుప్తా, అరిగే నారాయణ, అనిల్ సెట్, రవి డాక్టర్, బూత్ అధ్యక్షులు కంది పెద్ద మల్లేష్, మానూర్ సాయిలు, ఉల్లంగ గోపి, పవన్, శేఖర్, బి. శ్రీను, కార్యకర్తలు, రాంగోపాల్ రెడ్డి, కొప్పుల సాయిలు, రాఘవులు, పాల్గొన్నారు.



# బీజేపీ విజయం కాంగ్రెస్ అహంకారానికి చెంపపెట్టు

### బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ఉమ్మడి కరీంనగర్,మెదక్,ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థు లు ఘన విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ అహంకారానికి చెంబు పెట్టు అని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో బీజేపీ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి, గెలుపు సంబరాలు నిర్వహించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, గత 14 నెలల నుండి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో పేద ప్రజలను చేస్తున్న మోసానికి, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. జిల్లాలో పట్టభద్రులను, ఉపాధ్యాయులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని బెదిరింపులకు గురి చేసినా, పాఠశాలలు బంద్ చేసి ముఖ్యమంత్రి సభకు రావాలని హుకుం జారీ చేసిన, శివరాత్రి పండుగ పర్వదినాన సమావేశాలు పెట్టి, ఇబ్బందులకు గురి చేసిన, ఉపాధ్యాయులు భయపడకుండా, నేడు కాంగ్రెస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. అదే విధంగా పోలింగ్ రోజున నస్పూర్ లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతామనే భయంతో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ కార్యకర్తలపై పోలీసుల సమక్షంలో దాడులకు పాల్పడి, మరల బీజేపీ నాయకులపై నాలుగు నాన్ బెయిలబుల్ కేసులు చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఓటమి చెంప పెట్టు లాంటిదని, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల విజయం తధ్యమని, అదే విధంగా రానున్న శాసన సభ ఎన్నికల్లో సైతం జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2028 లో రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కాల్ల మల్లారెడ్డి, మున్నా రాజా సిసోడియా, పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు, మల్యాల శ్రీనివాస్, ఆకుల అశోక్ వర్ధన్, బోయినిగారు కృష్ణ, రాకేష్ రెన్వ, రెడ్డిమల్ల అశోక్, జోగుల శ్రీదేవి, బండి మల్లికార్జున్, పచ్చ స్వప్న రాణి, కొండవీటి తిరుమల, గాజుల ప్రభాకర్, బూర్ల చిరంజీవి, కర్ర లచ్చన్న, దేవరకొండ వెంకన్న, అనిల్, భరత్, మేన సూరి, రాజబాబు లు పాల్గొన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం మొదటి పరీక్షకు 97 శాతం హాజరు

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదటి రోజున 97శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. గురువారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు సాధారణ 5433 మంది హాజరు కావలసి ఉండగా, 5299 మంది, ఒకేషనల్ పరీక్షకు 638 మంది హాజరు కావలసి ఉండగా, 615 మంది హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు.



## నైతం శ్రీనివాస్‌ను శాశ్వతంగా విధులు నుండి తొలగించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు నైతం శ్రీనివాస్ పై చర్యలు తీసుకొని, అతనిని శాశ్వతంగా విధులు నుండి తొలగించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో డిటిడిఓకి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ సాయికుంట ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు నైతం శ్రీనివాస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తోటి మహిళపై అసభ్యంగా ప్రవర్తించి, దాడి చేసి, లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపిందన్నారు. ఆశ్రమ గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, మహిళ అధ్యాపకుతో సైతం శ్రీనివాస్ అసభ్యంగా, వక్రబుద్ధితో ప్రవర్తిస్తూ, మానసిక ఇబ్బందులకు గురి చేసినట్లు పలుమార్లు విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసిన, అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, తగిన విచారణ జరిపించి, తక్షణమే విద్యార్థులతో అధ్యాపకులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు నైతం శ్రీనివాస్ పై చర్యలు తీసుకుని, సస్పెండ్ చేసి, శాశ్వతంగా విధుల నుండి తొలగించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టివిజేఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, బిసివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా, టివిఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతికుమార్ లు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
07-03-2025
7

# శాంతిభద్రతలకు అవరోధమయ్యే భూసమస్యలపై తక్షణ చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో శాంతిభద్రతలకు అవరోధంగా మారే భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం దిశగా మండల, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి కమిటీలో తహశీల్దార్, ఎస్హెచ్ఓ లు ఉంటారని, నివాస ప్రాంతాలు, నిర్మాణ అనుమతులు, సరైన అనుమతులు లేని అక్రమ కట్టడాలపై మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్లను ప్రత్యేక అధికారులుగా తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల కమిటీ ప్రతినిధులు ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి, రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి, గ్రీవెన్స్ నంబర్ కేటాయిస్తారని తెలిపారు. దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారించడం జరుగుతుందని, కనీసం 15 రోజులు, గరిష్ఠంగా 21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించి, తగు సూచనలు చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు కమిటీ సూచనలు అనుసరించాలని తెలిపారు. సబ్ డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి, ఏసిపి లు ఉంటారని, మండల స్థాయి కమిటీ పనితీరును 15 రోజులకు ఒకసారి పరిశీలిస్తారని, సమస్యల పరిష్కారంలో మండల కమిటీకి తగు సూచనలు చేస్తారని, డివిజన్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల స్థాయి కమిటీకి సిఫారసు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, డిసిపి ఉంటారని, మండల, సబ్ డివిజన్ స్థాయి దరఖాస్తుల ప్రక్రియపై నెలవారి సమీక్ష నిర్వహిస్తారని, 21 రోజులలో పరిష్కారం కాని దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని తెలిపారు. నకిలీ, తప్పుడు ధృవపత్రాలుగా అనిపించినట్లయితే తదుపరి చర్యల కొరకు జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని సూచించారు. కమిటీల సంబంధిత పనితీరు, ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కొరకు జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 08736-250106 నంబర్ ను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలను కమిటీల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కమిటీకి సంబంధించిన అధికారులు నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మైనింగ్ రంగంలో మహిళా శక్తికి అరుదైన గౌరవం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో మైనింగ్ లో సత్తా చాటిన అతివలకు సన్మానం**

**హాజరైన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొగ్గు గనుల్లో పనిచేస్తూ ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఉత్తమ మహిళా ఉద్యోగులు, అధికారులను హైదరాబాద్లో గురువారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క ), సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో సింగరేణి సంస్థలో మైనింగ్ అధికారులుగా భూ గర్భ గనుల్లో విధులు నిర్వర్తిస్తున్న మైనింగ్ అధికారులు అంబటి మౌనిక (పీవీకే 5 ఇంక్లైన్), అల్లం నవ్య శ్రీ(జీడీకే 11 ఇంక్లైన్)లను సైతం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంకిత భావంతో పనిచేస్తున్న మహిళా అధికారులను సీఎండీ ఎన్ బలరామ్ ప్రశంసించారు. మహిళలకు భవిష్యత్ లో సింగరేణిలో మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు.

# లబ్ధిదారులు దళారుల మాట నమ్మి మోసపోవద్దు..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సు లో లబ్ధిదారులు మంజూరీ అయిన ఇందిరమ్మ ఇండ్లు వారు స్వంతగా నిర్మాణం చేసుకోవాలని, పైకం బేస్ మెంట్ లెవెల్ కు రూ. 1,00,000, లింటల్ లెవెల్ రూ. 1,00,000, స్లాబ్ పూర్తి అయిన తరువాత రూ. 2,00,000 డోర్ లు మరియు కిటీకీ లు పెట్టు న తర్వాత రూ. 1,00,000 మొత్తం రూ. 5,00,000 లు పూర్తి సబ్సిడీ పై విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల అకౌంట్ లో జమ అవుతాయిని తెలియజేయుట జరిగింది. లబ్దిదారులు దళారీల మాటలకు మోసపోవద్దు అని ప్రతి లబ్దిదారులు 400 అడుగులు తగ్గకుండా 500 అడుగులు లోపు వారికి నచ్చిన విధంగా అటాచ్ బాతు రూం మరుగుదొడ్డి తో నిర్మాణం చేసుకోవాలని తెలియజేయుట జరిగింది. ఈ కార్యక్రమం లో యంపిడిఓ రామారావు, తహశీల్దార్ హౌసింగ్ ఇంజనీరు లాల్ సాహెబ్, మండల పంచాయతీ అధికారి రజనీ, పంచాయతీ కార్యదర్శి రోజా, లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# ముమ్మరంగా ఇంటి పన్ను వసూలు .

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను వసూలు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది . గ్రామ కార్యదర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని చేపట్టినారు. ఇంటి పన్ను కట్టడం వలన జరిగే కలిగే ప్రయోజనాలను ఇంటి యజమానులకు వివరించడంతోపాటు పన్ను కట్టిన తర్వాత జరిగే ప్రయోజనాలను ఆచరణలో చూపెడుతున్నారు.

# మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు శశికాంత్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లోని గాండ్ల సంఘం వెనకాల భారీ అగ్నిప్రమాదం సంభవించి అగ్నికి 3 ఇండ్లు కాలి బూడిద అవడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. నిరుపేదలు అయిన.పిడుగు శంతవ్వ, సాయవ్వ, గంగామని లకు 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మియాపురం శశికాంత్.హాస్థానిక ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి ,పోచారం భాస్కర్ రెడ్డి కిహౌ తీసుకెళ్ళి ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలుహౌఅందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సందీప్ పాటిల్, కొరిమే రఘు, పృథ్వి, రాజు,ప్రశాంత్,బస్వంత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సత్తాని నిరూపించాలి

**అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు.**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

10న హైదరాబాదులో జరిగే రైతాంగ పక్కా మోర్చా పేరుతో జరిగే రైతాంగ మహా ధర్నాలో రైతాంగం రాజకీయాలకు అతీతంగా పాల్గొని మన రైతుల సత్తాని నిరూపించాలి. అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య పిలుపు ఇచ్చారు.సీతంపేట గ్రామంలో ఐక్య రైతు సంఘం సభ్యత చేర్పింపు కార్యక్రమం లో భాగంగా జరిగిన సభలో గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ మన రైతాంగం సంఘటితంగా రాజకీయాలకు అతీతంగా మన హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతాంగానికి ప్రభుత్వాలు కనీస మద్దతు ధర ప్రకటించి దానికి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో రైతాంగం రాజీలేని పోరాటం చేస్తుంది. ఆ పోరాటానికి మద్దతుగా మార్చి 10న హైదరాబాదులో పక్కా మోర్చా పేరుతో మహాధర్నాను నిర్వహిస్తుంది. ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మలేదు నాగేశ్వరరావు మాట్లాడుతూ వాళ్ళ రైతాంగం మార్కెట్ దోపిడీకి గురవుతున్నదని మార్కెట్లో మన రైతులకు జరుగుతున్న అన్యాయాలపై వ్యాపారస్తులు సిండికేట్ అయి ధర తగ్గిస్తున్నటువంటి విషయాలపై వారి మోసాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని చైతన్యవంతంగా వాటిని తిప్పి కొట్టాలని కోరినారు. ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయలేదని రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఇంకా ఈ సభలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు తో పాటు సీతంపేటకు చెంది న వందలాది రైతులు పాల్గొన్నారు .ఈ సభ రైతు నాయకులు పోలూరి మోహన్రావు అధ్యక్షతన జరిగినది .

# ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో పదిమంది లబ్ధిదారుల ఇళ్లకు మార్కింగ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంచు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రామారావు,కాంగ్రెస్ నాయకులు మడుపల్లి రాంప్రసాద్,లబ్ధిదారులు మేరిగిల స్వాతి,గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనువాసురావు, మడుపల్లి చిన్న భాస్కర్,కిరణ్ బాబు,రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం సహాయనిధి చెక్కు మంజూరైనది .చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన పగిళ్ళపల్లి నాగమణి కి 10000 వేల రూపాయలు మంజూరైన చెక్కు గ్రామ మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపి(భగత్ సింగ్) ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, మట్టా రవి, పగిళ్ళపల్లి రంగయ్య, పగిళ్ళపల్లి ఉప్పలయ్య ,పగిళ్ళపల్లి నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్‌కు నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఏ శ్రీనివాస్ కు నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు. కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వరరావు, లింగం రాంబాబు, కూరపాటి కిషోర్, బందెల నాగర్జున, బసవయ్య, ఓర్స్ వీరభద్రం, వంగూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్కేపల్లిలో16 లక్షలు సిసి రోడ్‌శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మత్కేపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం నుండి 16 లక్షలు సిసి రోడ్ నిర్మాణం కొరకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కి , చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మరియు ప్రజలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంపటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తిరుపతి అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి రామకోటేశ్వరరావు , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోల్లకొండ రామారావు , సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు , మాజీ రైతు కమిటీ సభ్యుడు వల్లమల నాగేశ్వరరావు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింశెట్టి శ్రీనివాసరావు , వలమల వెంకటరామయ్య , బొల్లికొండ వెంకటనారాయణ , గోద వెంకన్న, చింతకాని మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు బండి ఉపేందర్, వలమల సత్యం , సంకెళ్ల వీరబాబు, రాజోల తిరుపతిరావు, పగడాల వెంకటి, నర్సింశెట్టి గోపి,ఎరకల ఏసు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు చారికి స్వాగతం పలికిన విద్యుత్ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ గా ఇటీవల బాధ్యతలు చేపట్టి తొలిసారిగా బోనకల్ సెక్షన్ కి విచ్చేసిన సందర్భంగా వైరా డివిజన్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, బోనకల్ అసిస్టెంట్ ఇంజనీర్ టి.మనోహర్ చేతుల మీదుగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు. అనంతరం ఖమ్మం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు చారి బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ. విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ సౌర విద్యుత్ వల్ల కాలుష్యాన్ని తగ్గిస్తూ విద్యుత్ ఉత్పత్తిని పెంచుతూ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటుందని బోనకల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క ఇంటికి, వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు కరెంట్ బిల్లు వ్యవసాయ మోటార్ బిల్లు వ్యవసాయం భూమి యొక్క సర్వే నెంబరు విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్,బోనకల్ విద్యుత్ శాఖ ఏఈ టి మనోహర్ లైన్ ఇన్స్పెక్టర్ లు జి.నరసింహారెడ్డి,లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కే నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అన్మాండ్స్ పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్ ,బోనకల్, రావినూతల, చిరునోమల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేత ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగం భాస్కర్ ఉపాధ్యక్షులు, సురపల్లి భాను ప్రకాష్ ఉపాధ్యక్షులు,గర్దాస్ రాఘవేంద్ర ప్రధాన కార్యదర్శి,సురపల్లి గణేష్ కార్యదర్శి, సంగిశెట్టి నరేష్ కోశాధికారి, గుర్రం సత్యనారాయణ సహాయక కార్యదర్శి, వంగరి కృష్ణ ప్రసాద్ క్రీడల కార్యదర్శి, ఏల నరసింహ, గంజి ఉమాకాంత్, పగిడిమర్రి రాజేష్, అనంతరం సాయి కిషోర్ మాట్లాడుతూ పద్మశాలి యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బంధువులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినారు.

TIMES OF VARTHA (07-03-2025)MADKMA_times of varha main (13-2).qxd 3/7/2025 7:13 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 07-03-2025


## గోకుల్ పాల కేంద్రం ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేంద్ర కృష్ణ ఏర్పాటు చేసిన గోకుల్ పాల కేంద్రా ప్రారంభోత్సవంలో వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి పాల కేంద్రాన్ని ప్రారంభించారు, స్వయం ఉపాధి ఎంచుకున్న రాజేంద్ర కృష్ణను అభినందించి, కస్టమర్లకు కల్తీ లేని పాలను అందిద్దామన్న మంచి ఉద్దేశంతో, రాజేందర్ కృష్ణ మొదలుపెట్టిన ఈ పాల కేంద్రం లోని సేవలను కాలనీ ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని, అలాగే రాజేంద్ర కృష్ణ వ్యాపారానికి సహకరించి అభివృద్ధి పరచాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానికులకు తెలియజేశారు. అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ని రాజేంద్ర కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు రమేష్, లక్ష్మణ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, మహిళా మోర్చా నాయకులు శివరంజని ,వాణి నాయుడు, రూప, డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, పాశం శ్రీనివాస్, సిద్దు ,గణేష్ , సమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా శాంతిఖని గని -2 లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ప్రజాభిప్రాయ సేకరణ

### మద్దతు తెలిపిన కార్మికులు..వ్యతిరేకించిన రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి పాత శాంతిఖని గని వద్ద గురువారం సింగరేణి అధికారులు లాంగ్ వాల్ ప్రాజెక్ట్-2 విస్తరణ కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం రసాభాసగా జరిగింది. శాంతిఖని గని-2 లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నిర్వాసిత గ్రామాలైన గురిజాల, బట్వాన్ పల్లి, పెరికపల్లి, ఆకెనపల్లి, లింగాపూర్, బుచ్చయ్యపల్లి, పాత బెల్లంపల్లి గ్రామాల రైతులు ప్రాజెక్టు పనులను వద్దంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీగా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి తరలివచ్చారు. వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, వారు ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం లోపలికి చొచ్చుకొని వచ్చారు. కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు లాంగ్ వాల్ ప్రాజెక్టుకు అనుకూలంగా అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడంతో వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రైతులతో మాత్రమే సమావేశాన్ని నిర్వహించాలని, కార్మిక సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవద్దని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా లాంగ్ వాల్ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కారుకూరి రాంచందర్ మాట్లాడుతూ, జిఎం స్థాయి అధికారి చేసిన ఓపెన్ కాస్ట్ ప్రకటన వల్ల గ్రామాల్లో తీవ్ర అలజడి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌలిక వసతుల కల్పన పేరుతో నమ్మించి, గతంలో మోసం చేశారని ఆరోపించారు. ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి, గాలికి వదిలేసారని అసహనం వ్యక్తం చేశారు. ప్రభావిత గ్రామాలలో అభిప్రాయ సేకరణ పెట్టాల్సిన అధికారులు, సింగరేణి కార్మికులకు మాస్టర్లు వేసి, తీసుకొని వచ్చి, శాంతిఖని గని పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆకెనపల్లి గ్రామస్తుడు వై పర్వతాలు మాట్లాడుతూ ప్రస్తుతం 500 మీటర్ల లోతులో సైతం బోర్లు పడని పరిస్థితి ఉందని, లింగాపూర్ శంకర చెరువు పూర్తిగా నీరు ఇంకి పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక కార్యకర్త, తెలంగాణ రైతు సమాఖ్య నాయకులు మల్లయ్య మాట్లాడుతూ లాంగ్ వాల్ ప్రాజెక్టుతో రైతులకు సాగు, త్రాగునీరు కరువవుతుందని, అన్నదాతలను నిర్వాసితులుగా చేసేందుకు సింగరేణి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఐఎఫ్టియు నాయకులు చాంద్ పాషా మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ గనిగా ప్రచారం చేసిన ఏరియా జిఎం జి దేవేందర్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో భూగర్భ గనుల ప్రారంభించి, ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. లింగాపూర్ గ్రామస్తులు కారుకూరి వెంకటేష్ మాట్లాడుతూ.. ఓసి చేస్తున్నామన్న ప్రకటనతో మూడు నెలలు రైతులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు శాంతి ఖని గనిని ఓపెన్ కాస్ట్ చేయమని మీడియా సమావేశంలో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆకెనపల్లి గ్రామస్తుడు రెడ్డి పోశం మాట్లాడుతూ లింగాపూర్, బుచ్చయ్య పల్లి, ఆకెనపల్లి గ్రామాలకు సింగరేణి అధికారులు చేసిందేమీ లేదని ఆరోపించారు. శంకర్ చెరువుకు నీళ్లు అందిస్తామని మోసం చేశారన్నారు. రైతులు రాగం శెట్టి కుమార్, సబ్బని ముక్తేష్ సింగరేణి ప్రభావం వల్ల తమ కుటుంబాలకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. బట్వాన్ పల్లి గ్రామస్తులు చదువుల వెంకటరమణ మాట్లాడుతూ గోలేటి, మాదారం ప్రాంతాల్లో భూగర్భ గనులు ప్రారంభిస్తే నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, లాంగ్ వాల్ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎలాంటి లాభం ఉండదని తెలిపారు. పెరికపల్లి గ్రామస్తుడు సంగతి సత్యనారాయణ మాట్లాడుతూ రైతు కుటుంబాలను ఆగం చేసేందుకే ఈ ప్రాంతంలో అధికారులు లాంగ్ వాల్ గనిని విస్తరించే ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. మామిడి తోటలను పూర్తిగా నష్టపోతున్నామని, ఈ ప్రాజెక్టును రైతులంతా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు. సింగరేణి ఉద్యోగి కె. శ్రీనివాసరాజు మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాల నేతలు ప్రాజెక్టుకు అనుకూలంగా తమ అభిప్రాయాలను తెలిపారు. కాగా ప్రభావిత గ్రామాలలో ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తామని, ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మందమర్రి జిఎం జి దేవేందర్ హామీ ఇచ్చారు. రైతుల నుండి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని గ్రామాలలో త్రాగునీటి సమస్యతో పాటు సాగునీటి సమస్యను తీరుస్తామన్నారు. పెద్ద చెరువుతోపాటు, శంకర చెరువుకు ప్రాజెక్టు నుండి నీటిని మళ్లిస్తామన్నారు. ప్రభావిత గ్రామాల్లో పళ్ళ మొక్కల పెంపకానికి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. రోడ్లు, సిసి డ్రైన్ లు, పాఠశాలలు ఏర్పాటు చేసే విధంగా సంస్థ సిఎండి దృష్టికి తీసుకెళ్తానన్నారు. సింగరేణి డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణల దృష్టికి ప్రభావిత గ్రామాల సమస్యలను తీసుకెళ్లి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, ఐపిఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం





యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని రఘునాథపురం గ్రామానికి చెందిన ,తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ అన్నారు. గురువారం రఘునాథపురంలో పద్మశాలి యువ నాయకుల ఆధ్వర్యంలో పద్మశాలి మహాసభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 103 సంవత్సరాల చరిత్ర గల అఖిలభారత పద్మశాలి సంఘం చరిత్రలో మరో మైలురాయి,17 వ, అఖిలభారత పద్మశాలి మహాసభ అదేవిధంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి ఎనిమిదవ మహాసభ ఈనెల 9న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే 17వ, అఖిలభారత పద్మశాలి మహాసభ 8వ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు ఈ దేశంలోని 18 రాష్ట్రాల నుండి ప్రజా ప్రతినిధులు పద్మశాలి కుల బంధువులు అదేవిధంగా అక్కడి కార్యవర్గ సభ్యులు అదేవిధంగా మన తెలంగాణలోని 33 జిల్లాలలో నుండి పద్మశాలి కుల బంధువులు చేనేత వర్గాల నాయకులు అదేవిధంగా మరమగ్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు వారి మంత్రి వర్గం హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలకు వాక్ స్వాతంత్రము సామాజిక స్వాతంత్రము లేని నీరంకుశ పరిపాలనలోనే మన సమాజ పెద్దలు ధైర్యసాహసాలతో 1921 సంవత్సరంలోనే అఖిల భారత పద్మశాలి సంఘం ను స్థాపించి మన ఐకమత్యమును సభ్య సమాజమునకు చాటినారు.మన సమస్యలను సంఘ ఐక్యతను ప్రభుత్వాలు దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి సమాజ ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని పట్టుదలగా తీసుకోవడమైనదని ఇందు కొరకు రాష్ట్ర జిల్లా గ్రామ పట్టణాల నుండి మన పద్మశాలీలు అంతా ప్రభంజనంగా ఈ సమావేశమునకు హాజరై జయప్రదం చేసి సంఘ ఐక్యతను చాటాలని వారు పద్మశాలి కుల బాంధవులకు ముఖ్యంగా యువ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువ నాయకులు బల్ల సుదర్శన్, కటకం గణేష్ , బల్ల గణేష్, బల్ల రాజు, చిప్ప సుదర్శన్, కటకం పృధ్వి, గోలి కిరణ్ కుమార్, వనం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజారాం దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పంటి శిబిరం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామపంచాయతీ పరిధిలోని రాజారాం దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు, గురువారం హ్యాపీ డెంటిస్ట్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఉచితంగా పంటి శిబిరం నిర్వహించారు. విద్యార్థులు పండ్లు ఏ విధంగా తోముకోవాలి, దానివల్ల కలిగే ప్రయోజనాలు, ఇతరత్రా అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఫ్రీ పేస్ట్, బ్రష్, పెన్నులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వాతి సంతోష్ రెడ్డి సౌజన్య, సుహాసిని, అనిల్ రెడ్డి, అమృత్ సాయి, సందీప్, జీవన్, తోపాటుపాఠశాలప్రధానోపాధ్యాయులు లచ్చిరాం, రమేష్ గౌడ్, విజయలక్ష్మి తో పాటు విద్యార్థిని, విద్యార్థులు, ఎస్ఎంసి కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ మండలంలోని తాడుకోలు శివారులో ఉన్న ఠాగూర్ జూనియర్ ప్రైవేట్ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. కాఫీ ఇంగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట పరీక్ష నిర్వాణ అధికారులు, తదితరులున్నారు.

## తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..

### బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో...



టైప్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్, తిమ్మాపూర్ రెండు కొండలపై వెలసిన తెలంగాణ తిరుమల దేవస్థానం ఆలయంలో ఈనెల 4 న ప్రారంభమైన దశమ వార్షిక బ్రహ్మోత్సవం వేడుకలు అతి వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం శంభు రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రతినిత్యం పూజలు నిర్వహించి, యజ్ఞం లో పాల్గొంటున్నారు. దశమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను తిలకించడానికి నిజామాబాద్ కామారెడ్డి జిల్లా వాసులేకాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. గోవిందా గోవిందా అనే నామస్మరణ మధ్య ఆ కలియుగ దైవం వెలసిన కొండలు దద్దరిల్లిపోతున్నాయి. దశమ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శుభ కనిపిస్తుంది. ఆ కలియుగ దైవం శ్రీనివాసులు రోజుకొక అవతారంలో మాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హంస వాహనంపై శ్రీవారు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ,హంస వాహనం తన భుజాలపై ఎత్తుకొని మాడవీధుల్లో కొద్దిసేపు తిరిగారు. అనంతరం ప్రత్యేక వాహనంలో హంస వాహనాన్ని ఏర్పాటు చేసి భక్తుల ఏడుకొండలవాడా వెంకటరమణ గోవిందా గోవిందా అనే నామస్మరణ మధ్య హంస వాహనంపై శ్రీవారు మాడవీధుల్లో ఊరేగుతూ కొలిచే భక్తులకు కొంగు బంగారం గా కనిపిస్తూ వారు కోరిన కోరికలు తీర్చే దైవంగా శ్రీవారు హంస వాహనంపై మాడవీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, వెంకటేశ్వర స్వామి భక్తులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు..

## పద్మశాలి మహాసభకు గోడపత్రికల ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

అఖిలభారత పద్మశాలి సంఘం 17వ మహాసభ మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8వ మహాసభలు మార్చి 9న ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరుగుచున్నవి. ఇట్టి విషయమై పుట్టపాక గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి మార్కండేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ చిక్క వెంకటేశం పద్మశాలి మహాసభ ఆహ్వానం గోడపత్రికల ఆవిష్కరణ చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు హరిప్రసాద్, ఎక్స్ సర్పంచ్ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్, ఎక్స్ ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీమతి గజం పుష్పలత, నారాయణపురం యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్ నేత,పద్మశాలి సంఘం పుట్టపాక అధ్యక్షులు గజం హనుమంతు, ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి గూడెల్లి బాలరాజు, సహాయ కార్యదర్శి చెరుపల్లి అఖిల, రావిరాల మల్లేష్, కోశాధికారి ఐటిపాముల శంకర్, కార్యవర్గ సభ్యులు వంగర శ్రీనివాస్, కోడి శివరాములు, వాసం మహేష్, కొలను శంకర్, గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు, గజం రమేష్, గుండు చంద్రకళ, గౌరవ సలహాదారు పానుగంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సాయి ఆలయంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు కట్టపై కొలువుదిరిన హనుమాన్ సాయి ఆలయంలో గురువారం సాయి భక్తుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు హనుమాన్ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. సాయంత్రం పల్లకి సేవ ,భజన కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో హనుమాన్ సాయి ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగమేశ్వర్ గుప్తా, కార్యదర్శి వనం అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఉప్పరి లింగంతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్న సబ్ కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ మండలం తాడుకోలు గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించి పల్లె దవఖాన ద్వారా రోగులకు అందుతున్న సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బషీరుద్దీన్, ఎం పి ఓ సత్యనారాయణరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, నాయకులు మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి ప్రశాంతి, తదితరులు, పాల్గొన్నారు.

## తాడుకోల్ నర్సరీని పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలం తాడుకోలు గ్రామంలోని నర్సరీని గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీలు పెరుగుతున్న మొక్కలు ఎండి పోకుండా చూడాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీ ఓ సత్యనారాయణ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, నాయకులు మధుసూదన్ రెడ్డి ,కార్యదర్శి ప్రశాంతి, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (07-03-2025)MADKMA_times of varha main (13-2).qxd 3/7/2025 7:13 AM Page 9



# బూతు మాటలతో ఎంపీ అరవింద్‌కి మైలేజీ రాదు..

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఒక ఎంపీగా ఉన్న అరవింద్ తాను మాట్లాడే భాషతో, బూతులతో తనకు మైలేజీ వస్తుందని అనుకోవడం పొరపాటని ఆయన భాష నేర్చుకోవాలని,ఒక సీనియర్ మంత్రైయిన సుదర్శన్ రెడ్డిని పట్టుకొని ఆవిధంగా సంభోదించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం సుదర్శన్ రెడ్డిపై చేసిన అనుచిత వాక్యలను నిరసిస్తూ గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అరవింద్ దిష్టి బొమ్మను దహనం చేసారు.ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ మాట్లాడుతూ...బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పట్ల ఎంపీ అరవింద్ తన హోదా మరచి మాట్లాడుతున్నారని,మాజీ మంత్రి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని,ఎంపీ అరవింద్ తండ్రి వయసు ఉన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం తగదన్నారు.బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం కూడా పార్లమెంటు పరిధిలో ఉన్న విషయం గమనించాలన్నారు.జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈరంటి లింగం మాట్లాడుతూ...ఎంపీ అరవింద్ తన పార్లమెంట్ పరిధిలో ఎక్కడ పర్యటించారో తెలపాలన్నారు. పార్లమెంట్ సభ్యునిగా బోధన్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలన్నారు.కేవలం తన వ్యక్తిగత ప్రాబల్యం కోసం పాకులాడడం తగదన్నారు.అలాగే మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ... ఎంపీ అరవింద్ అభివృద్ధిని పక్కనపెట్టి జిల్లా రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం తగదన్నారు.మచ్చలేని నాయకునిగా జిల్లాలో రాష్ట్రంలో సుదర్శన్ రెడ్డికి పేరు ఉ ఒదన్నారు.ఎంపీ తీరు మార్చుకోకపోతే బోధన్ నియోజకవర్గంలో ఆయన తిరగకుండా అడ్డుకుంటా మన్నారు.అనంతరం ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.దీంతో రోడ్డుకిరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.ఈ ఆందోళన కార్యక్రమంలో



నాయకులు నారాయణ చౌదరి, నీరడి రవికుమార్, బొబ్బిలి శ్రీనివాస్,బంజా కామప్ప,కిషోర్, నవీన్,రాజ్ కుమార్, ప్రసాద్, సంజయ్,ఎజాజ్, ముచ్కూరి గంగాధర్, తాహెర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో తవ్వాకాలపై గ్రామస్తుల నిరసన..

## టెంట్ వేసుకొని బైటాయించిన గ్రామస్తులు..





టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి /రెంజల్

రెంజల్ మండలంలోని నీలా గ్రామ శివారు లోని ఖజానా కుంట చెరువులో నుండి ప్రభుత్వ అనుమతితో అభివృద్ధి పనులకు మొరం తవ్వకాలు జరుపుతున్నా అనుమతికి మించి తవ్వకాలు చేయడం వలన చెరువు గుంతలుగా ఏర్పడి తద్వారా చెరువులో నుండి అలుగు ద్వారా మాగ్రామంలోనికి నీరు రాకుండా చేస్తున్నారని నిరసిస్తూ గ్రామానికి చెందిన గుండ్ల కులస్తులు తవ్వకాలను నిలిపివేశారు. గ్రామానికి చెందిన సుమారు 50 మంది గ్రామస్తులు, జాలరులు తవ్వకాలు జరుపుతున్న ప్రదేశంలో టెంట్ వేసుకుని నిరసన వ్యక్తం చేశారు.సమాచారం అందుకొన్న ఇరిగేషన్ ఈఈ బలరాం మొరం తవ్వకాల స్థలమునకు విచ్చేసి గుండ్ల కులస్తులతో,గ్రామస్తులతో మాట్లాడి ఇకనుంచి ఏ గ్రామానికి చెందిన చెరువు గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించుకునేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఇప్పటివరకు తవ్విన చెరువును లెవెల్ చేయిస్తానని హామీ ఇచ్చారు. చెరువుకు రావలసిన నీటి కాల్వ పూడికలు తీయిస్తానని తెలిపారు.అంతేకాకుండా టిప్పర్లకు, జెసిబిలపై మైనింగ్ అధికారులకు పిర్యాదు చేసి జరిమానా విధించే ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో నీరసనను విరమించారు.ఈనిరసన కార్యక్రమంలో బేస్త కులస్తులు 50 మంది, ఎక్స్ వైస్ ఎంపీపీ యోగేష్, నీలా గ్రామం మాజీ సర్పంచులు రాఘవేందర్,రఘు,సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వనాథ సహిత అన్నపూర్ణేశ్వరి దేవాలయ నిర్మాణ భూమి పూజ

## పాల్గొన్న రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణ మునందు నూతనంగా శ్రీ కాశీ విశ్వనాథ సహిత అన్నపూర్ణేశ్వరి దేవాలయ నిర్మాణం పనులు ప్రారంభం సందర్భంగా (వి.ఎన్.ఆర్ ట్రస్ట్) చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతుల కరకమలములచే భూమి పూజ కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆ పరమశివుని కృపతో ఆలయ నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి కావాలని వచ్చే సంవత్సరం శివరాత్రి వరకు శ్రీ కాశీ విశ్వనాథ, అన్నపూర్ణేశ్వరి దేవతల దర్శన భాగ్యం భక్తులకు కలగాలని మనస్ఫూర్తిగా శివపార్వతులను వేడుకొని దృఢ సంకల్పం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అయినేని సుదర్శన్ రావు,నాయినేని సూర్యారావు, కుర్మయ్యగారి సుదర్శన్ రావు, వడ్డేపల్లి భూపతి రావు, వడ్డేపల్లి మురళీధర్ రావు, గొట్టిముక్కుల భాస్కర్ రావు, భగవాన్, కిషోర్, కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు..


# నూతన వస్త్రధారణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల్ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేక వీర్రాజు మనుమని నూతన వస్త్రధారణ కార్యక్రమంలో గురువారం పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి . ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గం ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

# వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురి వివాహ వేడుకల్లో గురువారం పాల్గొన్న తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తోపాటు మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ ఏనుగు రవీందర్ రెడ్డి . కూనీపూర్ నరేందర్ పటేల్ తో పాటు తదితరులు, ఉన్నారు.

# అఖండ హరినామ సప్త మహోత్సవంలో పాల్గొన్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం దోమలెడిగి గ్రామంలో నిర్వహించిన 8వ అఖండ హరినామ సప్తహా మహోత్సవం తుపాను శ్రీ రుక్మిణీ పాండురంగ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్యతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గశాసనసభ్యులు,పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపోతంగల్మండలప్రజాప్రతినిధులు, నాయకులు, పాండురంగా స్వామి భక్తులు, పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం ఐయన్‌టియుసి అధ్యక్షులుగా కర్క నాగరాజు

## నియామక పత్రాన్ని అందజేసిన ఇంచార్జి బండి రమేష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజు ను కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు గా నియమించినారు. నియామక పత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కర్క నాగరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పి.జె.ఆర్ ను ఆదర్శనంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్కనాగరాజు కి పార్టీ తరపున, నా తరపున సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. కర్క నాగరాజు మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఐ.యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు గా నియమించిన బండి రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. నియోజకవర్గం లో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గం లో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ అందరి సహకారం తో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందె విదంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి,వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్ కుమార్, అజాజ్ , బాలరాజు, హమీద్, అశోక్, హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షకూర్, కృష్ణ, నాగార్జున, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం, మూసాపేట్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ , బాలాజీ నగర్ కార్పోరేటర్ పగడాల శిరీష బాబు రావు, కార్యక్రమంలో గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్ , శేఖర్ గుప్తా, నేతి రాములు గుప్తా, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేటు మిని అంబులెన్స్ ఢీకొని యువకునికి గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వేగంగా వెళుతున్న మిని అంబులెన్సు ఢీకొని ఓ యువకునికి తీవ్ర గాయలైన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకొంది.వివరాలిలా ఉన్నాయి... ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన న్యావనంది రాజు అనే యువకుడు గురువారం ఉదయం పాలు తెచ్చేందుకు టిఎస్ 16-ఈటి -4800 నెంబరు గల బైక్ పై వెళుతుండగా, బోధన్ నుండి నిజామాబాదు వైపు అతి వేగంగా వెళుతున్న టిఎస్ -16-యూఏ-3689 నెంబరుగల మిని అంబులెన్సు దీకొట్టింది దీంతో బైక్ పై నుండి కిందపడడంతో రాజుకి తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాదు పట్టణంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుని తండ్రి న్యావనంది గంగాధర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు.

# విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డీఎస్పీ అబ్దుల్ రహమాన్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ కస్తూర్బా బాలికల పాఠశాల నందు ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ సందర్శించారు.పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి అనంతరం అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పరీక్షలు కాబట్టి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షించాలన్నారు. పరీక్షలు సక్రమంగా పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ పి.శివరామకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పిఠాపురంలో జరుగు జనసేన ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి



## ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాల నాయకులు, నియోజకవర్గం నేతలు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ కోరారు. దీనిలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. 14వ తేదీన జనసేన నేతలు భారీ ఎత్తున తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ హోదాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న పార్టీ ఆవిర్భావ సభ ఇది అని చిత్రాడ సభ వేదికగా పార్టీకి సంబంధించిన పలు అంశాలను అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారని ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ సూచనలు చేయనున్నారని వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు సైతం సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగం , ప్రచార కమిటీ కన్వీనర్ సాగర్, రాంతాలూరి , వీర మహిళ అధ్యక్షురాలు కావ్య మండపాక, శిరీష, వివిధ జిల్లాల కోఆర్డినేటర్స్ , గ్రేటర్ హైదరాబాద్ నాయకులు , వీర మహిళలు తదితరులు పాల్గొన్నార.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

## బిల్లులకు క్యాబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)..



1,355 గ్రామ పంచాయతీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉంటాయి. మరో 332 రెవెన్యూ గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి రాబోతున్నాయి" అని వివరించారు.

### మహిళా గ్రూపుల్లో సభ్యుల అర్హత వయసు పెంపు

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న చిత్తశుద్ధితో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద 'ఇందిరా మహిళా శక్తి పాలసీ–2025'ని క్యాబినెట్ ఆమోదించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి భద్రత, సహాయాన్ని అందించారో అదే మాదిరిగా ఇప్పుడు వారి అభివృద్ధి కోసం పాలసీని తెస్తున్నామన్నారు. "గతంలో గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలను సెర్ప్ కింద, పట్టణ ప్రాంత మహిళా సంఘాలను మెప్మా కింద పెట్టారు. ఇకపై రాష్ట్రంలో ఈ మహిళా సంఘాలన్నీ ఒకే గొడుగు కింద ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి గ్రూపుల్లో గతంలో 60 ఏళ్లకే సభ్యులకు రిటైర్మెంట్ ఉండేది. దీనిని 65 సంవత్సరాలకు పొడిగించాం. గతంలో 18 ఏళ్లు నిండినవారికే సభ్యులుగా చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు దీనిని 15 ఏళ్లకు కుదించాం. అంటే... 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మధ్య వయసువారు మహిళా శక్తి గ్రూపుల్లో సభ్యులుగా ఉండొచ్చు" అని వివరించారు.

## లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై స్టే

(మొదటి పేజీ తరువాయి)..



లేదంటూ పిటిషనర్ ఆరోపించారు. కాగా, మల్టీపర్పస్ ఇండస్ట్రి యల్ పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణకు నవంబర్ 30న, డిసెంబర్ 1న రెండు నోటిఫికేషన్లను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో దుద్యాల మండలంలోని లగచర్ల , పోలేపల్లి , హకీంపేట్ , పులిచర్లకుంట తండా, రోటిబండ తండాల పరిధిలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం 1,177 ఎకరాల భూసేకరణకు టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. అందులో 534 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా 643 ఎకరాలు పట్టా భూమి ఉంది. అయితే, భూనిర్వాసితులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.20 లక్షలు, 150 గజాల ప్లాటు, ఇంటికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆయన గ్రామా ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో వారంతా భూసేకరణకు అంగీకరించారు. పోలేపల్లి, హకీంపేట్, లగచర్ల , పులిచర్లకుంట తండాలో ఇప్పటికే సర్వే కాగా పోలేపల్లి రైతులకు నష్ట పరిహారం అందించారు. రోటిబండ తండా పరిధిలో ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసేందుకు అధికారులను రైతులు అడ్డుకున్న విష యం విదితమే.

# కాంగ్రెస్‌లో కష్టపడ్డ వారికి గుర్తింపు

### తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి ప్రమాణస్వీకారం

తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త



కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపుతో పాటు పదవులు అవే వస్తాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం నాడు తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఎల్సోజ్ చామంతి నరేష్ తోపాటు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నరేష్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో సామాన్య కార్యకర్తగా అంచలంచలుగా ఎదిగి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసినందున ఈరోజు మార్కెట్ కమిటీ పదవి దక్కిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారి సేవలను పార్టీ గుర్తిస్తుందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో దేశవ్యాప్తంగా దళిత, గిరిజనులకు సముచిత స్థానం కల్పించి వారికి అన్ని రంగాలలో ప్రాముఖ్యత కల్పించారని అన్నారు. నేడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాభిమానాన్ని పొందారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని గ్యారంటీ లను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కిందని చెప్పారు.తాను తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఏళ్లుగా చేసిన కృషి ఫలితంగానే తనను ఈ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజ కవర్గ ప్రజలు 50వేల మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తిరుమలగి రి, మోత్కూర్ మున్సిపాలిటీ తో పాటు సింగిల్ విండో చైర్మన్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయన చెప్పారు. నియోజకవర్గ మొత్తం కాంగ్రెస్ మయంగా మారిపోయిందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ తో పాటు తొండ గ్రామంలో 300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయించానని అన్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టానని ఆయన చెప్పారు. తాను తెలంగాణ ఉ ద్యమకారుడుగా ఈ ప్రాంత ప్రజల కష్టాసుకాలను తెలుసుకొని వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినున్నట్లు చెప్పారు. తిరుమలగిరి మండలంలో కోక్యా తండా ను పైలెట్ ప్రాజెక్టుగాఎంపిక చేశామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు పనికి రాకుండా పోయాయని ఆయన చెప్పారు. మార్కెట్ కమిటీలు రైతు సంక్షేమ కోసం రైతుల పక్షపాతిగా పనిచేసే మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా ఏల్సోజు చామంతి తో పాటు డైరెక్టర్లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార కార్పొరేషన్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, రామోజీ సుధాకర్, నాతి వీరమల్లు గౌడ్, కల్లెట్లపల్లి రాములు, ఉ పేందర్, దరావత్ రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్

### కార్మికుల జాడ కోసం కొనసాగుతున్న సహాయక చర్యలు
### టన్నెల్‌లోకి సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
### సొరంగంలో నుంచి దుర్గంధం
### మట్టి పనులకు ఆటంకం
### ప్రమాద ప్రదేశానికి రోబోలను పంపే యత్నం

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ఎస్ఎల్బీసీ సొరంగంలో కార్మికుల ఆచూకీ కోసం కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్‌ను రప్పిస్తున్నారు. ప్రమాదం జరిగి 13 రోజులైనా కార్మికుల జాడ తెలియడం లేదు. రెస్క్యూ టీంలు ప్రాణాలకు తెగించి పని చేస్తున్నాయి. కార్మికుల కోసం చేయని ప్రయత్నాలంటూ లేవు. సిబ్బందికి రోజుకో సమస్య ఎదురవుతోంది. లోపల శానిటేషన్ సమస్య తలెత్తుతోంది. ఊట నీరు, మట్టి పేరుకు పోయి ప్రమాద స్థలం కాంక్రీట్‌గా మారింది. దీంతో మట్టిని వెలికి తీయడం కష్టంగా మారింది. టీబీఎం మిషన్ దగ్గర సొరంగం కూలుతుందనే భయాందోళన నెలకొంది. అందుకే ప్రభుత్వం రోబో టెక్నాలజీతో కార్మికులను రక్షించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఎన్వీ రోబో టెక్నాలజీ బృందాలను సొరంగంలోకి పంపి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఏ పనికి ఎటువంటి రోబో వాడాలో నిశితంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే రోబోలు రంగంలోకి దిగుతాయి. ఐటీ నిపుణుల బృందంతో టన్నెల్‌లోకి వెళ్లిన సింగరేణి, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అక్కడి పరిస్థితులను పరిశీలించి కార్మికులను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నాయి. పరిస్థితులను ఎప్పటికప్పుడూ గమనిస్తూ సహాయక బృందాలకు దిశానిర్దేశం చేస్తున్న డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పర్యవేక్షణలో నిర్విరామంగా పనులు సాగుతున్నాయి. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కేరళ నుంచి ప్రత్యేకంగా క్యాడవర్ డాగ్స్‌ను రప్పిస్తున్నట్టు అరవింద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం టన్నెల్ వద్ద జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఐటీ నిపుణులు, సింగరేణి సాంకేతిక నిపుణులు, సైనిక అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

రోబోల ఏర్పాటుపై పరిశీలన : కార్మికులను వెలికి తీసే క్రమంలో రెస్క్యూ టీమ్‌లకు ఎలాంటి ప్రమాదమూ జరగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. రోబో టెక్నాలజీని ఉపయోగించి పనులు నిర్వహించాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. శానిటేషన్ వెహికిల్స్‌ను సొరంగంలోకి పంపుతున్నారు. అయితే సొరంగంలో శానిటేషన్ సమస్య జఠిలంగా మారింది. ఒకే ప్రాంతంలో 150 మంది పనులు నిర్వహిస్తున్నారు. ఎన్‌జీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ, హైడ్రా నిపుణులు, అధికారుల పర్యవేక్షణలో ఎన్వీ రోబో టెక్నాలజీ వాడితే ప్రయోజనం ఉంటుందని అధికారులు తెలిపారు. సహాయక చర్యలను గురువారం సాయంత్రం మినిస్ట్రీ ఫర్ హోం అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సెక్రెటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ పర్యవేక్షించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయనకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి అరవింద్‌కుమార్ టన్నెల్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు.

టన్నెల్ లోపల 13.650 కిలోమీటర్ల ప్రాంతంలో బోర్ మిషన్‌పై రాళ్లు, మట్టి పడి దాదాపు 150 మీటర్ల పొడవు ఉన్న మిషన్ పూర్తిగా ధ్వంసమైందన్నారు. అందులోనే 8 మంది చిక్కుకుపోయారన్నారు. నీరు రావడం, మట్టి, రాళ్లతో కలిసి పోయిందన్నారు. ప్రస్తుతం టీబీఎంను కొద్దికొద్దిగా కట్ చేస్తూ ముందుకు పోతూ కార్మికుల కోసం వెతుకుతున్నట్టు వివరించారు.పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, కేరళ నుంచి వచ్చిన క్యాడవర్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి సాయంత్రం టన్నెల్‌లోకి వెళ్లారు. శుక్రవారం ఉదయం క్యాడవర్ డాగ్‌లను స్క్వాడ్‌తో పంపిస్తారు. పర్యవేక్షణ పనుల్లో జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, డోగ్ర రెజిమెంట్ కమాన్‌డెంట్ పరిక్షిత్ మెహ్రా, ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, జయప్రకాష్ అసోసియేట్ ఎం.డి. పంకజ్ గౌర్ తదితరులు ఉన్నారు.

# రూ.1,500 కోట్లతో భారీ ప్లాంట్

### తుక్కుగూడలో లెన్స్‌కార్ట్ కళ్లజోళ్ల పరిశ్రమకు శంకుస్థాపన సుమారు 2వేల మందికి ఉపాధి అవకాశాలు రెండేళ్లలో ఉత్పత్తి ప్రారంభం
### తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు




**హైదరాబాద్:** తెలంగాణ లో పెట్టుబడులు పెట్టి 'తెలంగాణ రైజింగ్' లో భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తూ తెలంగాణ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. రూ.1500 కోట్లతో వ్య యంతో ఏర్పాటు చేయబోయే లెన్స్‌స్కార్ట్ కం పెనీ ప్లాంట్‌కు మంత్రి చేతుల మీదుగా గురువారం శంఖుస్థాపన జరిగింది. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ ఈ ప్లాంట్‌కు ప్రభుత్వం తరఫున తుక్కుగూడ సమీపంలో రావిర్యాలలో 50 ఎకరాలు కేటాయించామని తెలిపారు. ఈ కంపెనీ ఏర్పాటుతో సుమారు రెండు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటి కే లెన్స్‌స్కార్ట్‌కు రాజస్థాన్‌లో అధునాతన కళ్లజోడు తయారీ యూనిట్ ఉందని, అయితే తెలంగాణలో ఏర్పాటు కాబోయే ప్లాంట్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాంట్ అని అన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్ తెలంగాణకు తలమానికం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తయారీ రంగంలో తెలంగాణను ఈ ప్లాంట్ మరింత ముందుకు తీసుకెళుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల పరిస్థితులున్నాయన్న మంత్రి శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని తెలిపారు. లెన్స్ కార్ట్ ప్రపంచంలోనే అతి పెద్ద కళ్లజోడుల తయారీ కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. దీంతో తెలంగాణ బ్రాండ్ విశ్వ వ్యాప్తం అవుతుందని వెల్లడించారు. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం, లెన్‌స్కార్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య గతేడాది డిసెంబర్ 8న ఒప్పందం (ఎంఓయు) కుదిరిందన్నారు.

### -రెండేళ్లలో ఉత్పత్తి ప్రారంభం

లెన్ స్కార్ట్ కంపెనీ ప్లాంట్ రెండేళ్లలో ఉత్పత్తి ప్రారంభిస్తుందని అన్నారు. నాలుగేళ్లలో పూర్తిగా కార్యకలాపాలు మొదలవుతాయని తెలిపారు. ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులు జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్, తైవాన్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, మలేషియా, వియత్నాం, యుఏఈ, సౌదీ అరేబియా దేశాలకు ఎగుమతి అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, లెన్స్ కార్ట్ ప్రతినిధులు చౌదరి, సుమిత్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం



మహేశ్వరం తుక్కుగూడ సమీపంలోని రావిరాల గ్రామం దగ్గరలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్–13పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఔటర్ పై మొక్కలకు నీరు పోస్తున్న నీళ్ల ట్యాంకర్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. వాటర్ మెన్ రాములు , కారులో పక్కన కూర్చున్న రవీందర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న కృష్ణారెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించారు. కారులో ఉన్న వ్యక్తులు నాగర్‌కర్నూల్‌కి, వాటర్ మెన్ కొంగరాకాలన్‌కి చెందిన వారుగా గుర్తించారు. వాటర్ ట్యాంకర్ ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని అదిబట్ల సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. అదిబట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066